RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 21 జనవరి 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:194

# తెలంగాణతో

## భాగస్వామ్యానికి గూగుల్ ఆసక్తి

**సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా సమావేశం**

**ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ రంగాల్లో సహకారం**



దావోస్::ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. వ్యవసాయం, వాతావరణ మార్పు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపింది. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్?లలో భాగస్వామ్యం పంచుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది.

దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా (ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సమావేశమయ్యారు. ప్రధానంగా వాతావరణంలో పెను మార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న కాలుష్యం వంటి సమస్యల పరిష్కారాలపై సమగ్రంగా చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న జఖ=జు, ౧ాఖ=జు, =ూా=జు అభివృద్ధి నమూనాను వివరించారు. కోర్ హైదరాబాద్? సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను వివరించారు.



ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్ ఇన్నోవేషన్?కు మరింత మద్దతు వంటి రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

తొలి గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్?ను హైదరాబాద్?లో ఏర్పాటు చేసినందుకు గూగుల్ బృందానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ రంగంలో ఎరువుల అతిగా వినియోగం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంపై ఈ సమావేశంలో ప్రతినిధుల బృందం చర్చించింది. సమస్యల పరిష్కారానికి, సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ శ్రీ సంజయ్ గుప్తా మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్?లు మరియు వాతావరణ మార్పు అంశాల్లో తెలంగాణకు పూర్తి స్థాయిలో మద్దతు అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని తెలిపారు.

సీఎంతో పాటు సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విస్తృత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫచవతీతీచసచవతీతీచ స్కిల్లింగ్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలాతో భాగస్వామ్యం, ఏఐ పాఠ్యాంశాల అమలును ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వం పాఠశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా, టీ-ఫైబర్ ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ అందిస్తుందని వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జ్యూరిచ్ లో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



హైదరాబాద్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు ?2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ప్రతినిధి బృందం స్విట్జర్లాండ్లోని జ్యూరిచ్ నగరానికి చేరుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రతినిధి బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇప్పటికే దావోస్కు చేరుకున్నారు. దావోస్లో నాలుగు రోజుల పాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (చిఇఈ) సమావేశాలు తెలంగాణ ప్రతినిధి బృందం పాల్గొననుంది. మొదటి రోజున వివిధ రంగాల కు చెందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో జరిగే సమావేశాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ 2047' రోడ్ మ్యాప్ను పరిచయం చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలు, ప్రభుత్వ విధానాలు, పెట్టుబడులకున్న అనుకూలతలను ప్రస్తావించడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు.



డిసెంబర్ లో ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచిన అభివృద్ధి నమూనా కు అనుగుణంగా సుస్థిర పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యం ఎంచుకున్నారు.

## తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం అవ్వండి...

### మంత్రి శ్రీధర్ బాబు

వార్తా 2 లో



# ఆనంద్ కుమార్ పై దాడి చేసిన

**కార్పొరేటర్ శంకర్ యాదవ్, కృష్ణలపైన నాన్ బెలబుల్ వారంటూ కేసు నమోదు చేయాలి-గడ్డం శ్రీనివాస్ యాదవ్**





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిహైదరాబాద్ సిటీ/గోషామాల్ నియోజవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తున్న, టిఆరచవతీతీచస్ సీనియర్ నాయకులు ఎం ఆనంద్ కుమార్ గౌడ్ పైన, బేగంబజార్ కార్పొరేటర్, జి శంకర్ యాదవ్, ఎమ్మెల్యే రాజాసింగ్ పిఏ కృష్ణల పైన, నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్, స్పందించి నాన్ బెలెబుల్ వారెంట్ కేసు నమోదు చేయాలని, హైదరాబాద్ పార్లమెంటు, టిఆరచవతీతీచస్,కంటెస్టెడ్ ఎంపీ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు, ఈ మేరకు మంగళవారం, గడ్డం శ్రీనివాస్ యాదవ్,టిఆరచవతీతీచస్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్, మహేష్ గౌడ్, నరేష్ గౌడ్, రాధాకృష్ణ, శీను లతో కలిసి, చాపల్ రోడ్డులోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న, ఎం ఆనంద్ కుమార్ గౌడ్, ను గడ్డం శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోనీ, ప్రజాజీవనంలో, సమస్యల పైన పోరాటం చేయాల్సిందేనని ఆయకు, మనోధైర్యాన్ని, తెలిపారు, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల,సమావేశంలో గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,,,, బేగంబజార్ కార్పొరేటర్, జి శంకర్ యాదవ్, పూర్తిగా అవినీతిమయంలో కూరుకుపోవడంతో పాటు, రౌడీయిజం చలాయిస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు, అప్రమత్తంగా ఉండాలన్నారు, ఆనంద్ కుమార్ గౌడ్ ను, రాజకీయంగా ఎదుర్కోలేకనే, భౌతిక దాడులకు దిగిన, కార్పొరేటర్ శంకర్ యాదవ్, బిజెపి నాయకులు కృష్ణలను పైన, బిజెపి పార్టీ అధిష్టానం, వెంటనే స్పందించి, ఇరువునీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, బేగంబజార్ లో, ఎక్కడ అక్రమంగా బిల్డింగ్ కట్టాలంటే, అక్కడ శంకర్ యాదవ్ వాలిపోయి,, తన అనుచరులతో, నిబంధనల కు,విరుద్ధంగా, బహుళతస్తులను నిర్మిస్తూ, ప్రభుత్వ ఖజానాకు, తూట్లు పొడుస్తున్న శంకర్ యాదవ్ పైన, ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, ఆనంద్ కుమార్ గౌడ్, స్థానిక ప్రజల అభ్యర్థుల మేరకే, అక్కడ వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు వెళితే, ఆయనపై గుండాల, అసభ్య పదజాలంతో, దూషించడం, పైగా తెలిపే దాడి చేయడం, సరైన పద్ధతి కాదన్నారు, ఈ విషయంపై, త్వరలో నగర పోలీస్ కమిషనర్,, సిపి, సజ్జనార్, ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు, త్వరలో శంకర్ యాదవ్, అవినీతి అక్రమాలు, ఒక్కొక్కటి మీడియా పూర్వకంగా, విడుదల చేస్తామని, రౌడీల వ్యవహరించిన శంకర్ యాదవ్ ను, రాజకీయంగానే దెబ్బకొడతామని గడ్డం శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు

# ప్రజాబలం

**21 జనవరి 2026 బుధవారం**


# ఇస్రోకు ఏమైంది....

ఇస్రో ఎంతో విలువైనదిగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ ఇప్పుడు వరుస వైఫల్యాలను ఎదుర్కొంది.ఇస్రో వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) జనవరి 12న పీఎస్ఎల్వీ–సీ62 ద్వారా మొత్తం 16 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపే ప్రయోగాన్ని నిర్వహించింది. వీటిలో ఈఓఎస్–ఎన్1 ఉపగ్రహం కూడా ఉంది.కానీ, రాకెట్ పనితీరులో ఒక లోపం తలెత్తిందని ఇస్రో తెలిపింది. రాకెట్ వెళ్లాల్సిన మార్గం నుంచి పక్కకు తప్పుకుందని వెల్లడించిన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పారు.కిందటేడాది మే నెలలో ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వీ–సీ61 ప్రాజెక్టు కూడా విఫలమైంది. దీంతో పీఎస్ఎల్వీ రాకెట్లకు ఇది వరుసగా రెండో వైఫల్యమని నిపుణులు భావిస్తున్నారు.ఇస్రో ఇప్పటివరకు పీఎస్ఎల్వీ రాకెట్లతో 63 మిషన్లు పూర్తి చేసింది. చంద్రయాన్–1, మంగళ్యాన్ (మార్స్ ఆర్బిటర్ మిషన్), సూర్యుడిని పరిశోధించే ఆదిత్య ఎల్–1 వంటి కీలక మిషన్లలో ఇస్రో పీఎస్ఎల్వీ రాకెట్లనే ఉపయోగించింది. 2017లో ఒకే మిషన్లో 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి ప్రపంచ రికార్డు సృష్టించింది.ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ–సీ61మిషన్ 2025 మే 18న విఫలమైంది. ఇస్రో చరిత్రలో దీన్ని అత్యంత అరుదైన వైఫల్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. దాదాపు 8 నెలల విరామం తర్వాత, ఇప్పుడు (జనవరి 12) పీఎస్ఎల్వీ రాకెట్ మరోసారి గమ్యాన్ని చేరుకోలేకపోయింది.కానీ, ఈ సమస్య ఇక్కడితోనే ముగియదని మొహాలీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వి. వెంకటేశ్వరన్ అన్నారు.కిందటేడాది మే నెలలో చేపట్టిన సీ61 ప్రయోగం ఎందుకు విఫలమైందో ఇప్పటికీ స్పష్టమైన కారణాలు తెలియరాలేదు'మామూలుగా ఏ రాకెట్ ప్రయోగం జరిగినా, అది విజయవంతమైనా లేదా విఫలమైనా దాని పనితీరుపై లోతైన విశ్లేషణ జరుగుతుంది. గతంలో ఏదైనా ప్రాజెక్టు విఫలమైతే దానిపై ఇచ్చే 'ఫెయిల్యూర్ అసెస్మెంట్ రిపోర్ట్' చాలా పారదర్శకంగా ఉండేది.పీఎస్ఎల్వీ–సీ61 ప్రాజెక్టుకు సంబంధించిన ఫెయిల్యూర్ అసెస్మెంట్ రిపోర్టును ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. కానీ, ఇప్పటికీ దాన్ని బహిరంగంగా విడుదల చేయలేదు. ఆ ప్రయోగం ఎందుకు విఫలమైందో అసలు కారణాలు ఇప్పటికీ ప్రజలకు తెలియడం లేదుభారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ ఇన్–స్పేస్ రాబోయే పదేళ్ల కోసం ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.'ప్రపంచ అంతరిక్ష మార్కెట్లో 2033 నాటికి భారత్ వాటాను 8 శాతానికి పెంచడం. తద్వారా భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 44 బిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం' అని తన భవిష్యత్ ప్రణాళికల్లో ఇన్ –స్పేస్ పేర్కొంది.ప్రపంచ అంతరిక్ష మార్కెట్లో 2023 నాటికి భారత్ వాటా 2 శాతంగా ఉందని, భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఇన్–స్పేస్ వెల్లడించింది.ప్రభుత్వ మద్దతు బలంగా ఉండటం, సాంకేతిక అభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్) అభిప్రాయపడింది.

'అంతర్జాతీయ మార్కెట్ను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో ఇస్రో గర్వంగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ రెండుసార్లు విఫలం కావడం ఇస్రోకు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్లో పీఎస్ఎల్వీ రాకెట్ విశ్వసనీయత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది' అనే అభిప్రాయం బలపడుతోంది. పీఎస్ఎల్వీకి ఇప్పుడు తగిలిన ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకొని తర్వాతి ప్రయోగాలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐతో శాస్త్రవేత్త సువేందు పట్నాయక్ అన్నారు.

'రైలు బోగీలు ఒకదానితోఒకటి ఎలా అనుసంధానమై ఉంటాయో, అలా పీఎస్ఎల్వీ కూడా 4 రాకెట్ల కలయిక. ప్రయోగించడానికి రాకెట్ సిద్ధంగా ఉన్నప్పుడు, కింద నుంచి పైకి వరుసగా పీఎస్1, పీఎస్2, పీఎస్3, పీఎస్4 అనే నాలుగు విభాగాలు అనుసంధానమై ఉంటాయి. ఇందులో పీఎస్1, పీఎస్3లలో ఘన ఇంధనం ఉంటుంది. మిగతా రెండింటిలో ద్రవరూప ఇంధనం నింపుతారు' అని ఆయన వివరించారు.'పీఎస్1లో ఉండే ఘనరూప ఇంధన రాకెట్, భూమి నుంచి గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పైకి లేవడానికి కావాల్సిన ప్రొపల్షన్ను అందిస్తుంది. ఈ దశలో నిశ్చల స్థితిలో ఉన్న రాకెట్ థ్రస్ట్ను అందుకొని పైకి కదులుతుంది. అయితే ఈ దశలో భూమి నుంచి కొన్ని కిలోమీటర్ల ఎత్తు వరకే రాకెట్ ఎగరగలదు' అని ఆయన వివరించారు.'పీఎస్2లో ద్రవ ఇంధనం ఉంటుంది. రాకెట్ ఏ దిశలో వెళ్లాలనే అంశాన్ని ఇది నిర్ణయిస్తుంది. అలాగే, రాకెట్ ఏ కక్ష్యలోకి వెళ్లాలో కూడా ఈ దశలోనే ఖరారవుతుంది.దీని తర్వాత మూడో దశలో మళ్లీ ఘన ఇంధనాన్ని ఉపయోగించుకొని అంతరిక్షంలో రాకెట్ మరింత ఎత్తుకు వెళుతుంది.చివరిదైన నాలుగో దశలో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇది ఉపగ్రహాలను వాటి నిర్దేశిత కక్ష్యలో కచ్చితంగా ప్రవేశపెట్టేలా చేస్తుంది' అని వెంకటేశ్వరన్ తెలిపారు.పీఎస్ఎల్వీ–సీ62 ప్రాజెక్టులో రాకెట్ మూడో దశ వరకు అనుకున్న విధంగానే ముందుకు సాగిందని వెంకటేశ్వరన్ చెప్పారు.ఈ దశకు చేరుకున్నాక ఒక పెద్ద సమస్య ఎదురైనట్లు తెలిపారు.ఆవిరి పీడనం తగినంత లేకపోవడమే ఈ సమస్య రావడానికి కారణమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారని పేర్కొన్న వెంకటేశ్వరన్, దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాన్ని సులభంగా వివరించే ప్రయత్నం చేశారు.'గాలితో నిండిన బెలూన్ మూతిని తెరిస్తే అది వ్యతిరేక దిశలో వేగంగా వెళ్తుంది. కానీ, బెలూన్ మూతినివెడల్పుగా తెరిస్తే, గాలి వేగంగా బయటకు వెళ్లిపోయి బెలూన్ వేగం మారొచ్చు. రాకెట్ విషయంలో కూడా ఇలాగే జరిగింది. రాకెట్ నడుస్తున్నప్పుడు, దాని పొగ బయటకు వచ్చే ముక్కు భాగం (నాజిల్) వద్ద అనుకున్న స్థాయిలో ఒత్తిడి (ప్రెజర్) ఏర్పడలేదు' అని ఆయన వివరించారు.అయితే నాజిల్ వద్ద ఈ పీడనం సరిగ్గా ఏర్పడకపోవడానికి కారణం ఏమిటనేదే ఇక్కడ అసలు సమస్య.'నాజిల్ విరిగి ఉండొచ్చు. లేదా పీఎస్3 ఇంధనంలో సమస్య ఉండొచ్చు. అంటే రాకెట్లో ఘన ఇంధనాన్ని నింపేటప్పుడు సరైన నిష్పత్తిలో అది లేకపోవచ్చు. అసలైన కారణం ఏమిటనేది ఇస్రో ఇంకా ప్రకటించలేదు' అని వెంకటేశ్వరన్ చెప్పారు."అయితే, 2025 మే నెలలో విఫలమైన సీ61 ప్రాజెక్టులో కూడా సరిగ్గా ఇదే మూడో దశలో ఇటువంటి సమస్యే రావడం ఆందోళనకరమని" ఆయన అన్నారు."దీనికి సంబంధించిన నివేదికను బహిరంగంగా విడుదల చేయలేదని" కూడా ఆయన తెలిపారు.'ఒక రాకెట్ ప్రయోగం తర్వాత దానికి సంబంధించిన పూర్తి నివేదిక తయారు చేస్తారు. ఈ నివేదిక ద్వారానే ఇస్రోకు విడిభాగాలు అందించిన వారు నాణ్యమైనవి ఇచ్చారా? ఇస్రోలో తగినంతగా పరీక్షలు చేయకుండానే పంపించారా? ఎవరిది తప్పు? అసలు తప్పు ఎక్కడ జరిగింది? అనేది తెలుసుకోవడం సాధ్యమవుతుంది.

# నితిన్ నబిన్ నాకు బాస్.. నేను పార్టీ కార్యకర్తని : ప్రధాని మోదీ





న్యూ డిల్లీ జనవరి20 (ఎక్స్ న్యూస్ న్యూస్ ).; భార?తీయ జ?న?తా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడి గా నితిన్ న?బిన్ ఇవాళ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయనపై ప్రశంసలు కురిపించారు. నబిన్? పార్టీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే మలీనియల్? అని అభివర్ణించారు. పార్టీ పరంగా నబిన్? తనకు బాస్? అని.. తాను మాత్రం పార్టీ కార్యకర్తనే అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇచ్చిన బాధ్యతలను నబిన్? విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు.భార?తీయ జ?న?తా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిగా నితిన్ న?బిన్ ) పేరును ఆ పార్టీ ఇవాళ అధికారికంగా ప్రకటించింది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాల?యంలో జ?రిగిన కార్యక్రమంలో.. రిట?ర్నింగ్ ఆఫీస?ర్ కే ల?క్ష్మణ్ చేతుల మీదుగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన స?ర్టిఫికేట్?ను నితిన్ అందుకున్నారు. ప్రధాని న?రేంద్ర మోదీ, బీజేపీ మాజీ అధ్యక్షుడు జేపీ న?డ్డా, కేంద్ర మంత్రులు రాజ్?నాథ్ సింగ్?, అమిత్ షా, నితిన్ గ?డ్కరీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త అధ్యక్షుడిగా నితిన్ బాధ్యత?లు స్వీక?రించారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలో రూ.31.70 కోట్లతో అభివృద్ధి పనులు...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు,సంగారెడ్డి మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రూ.31.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు,ఈ సందర్భంగా హెచ్ఎండీ నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు, సీడీఎంఏ నిధులతో రాజీవ్ పార్క్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు,అదేవిధంగా అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ పథకం కింద రూ.18.70 కోట్లతో రోడ్లు, మురుగు కాలువలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులు చేపట్టనున్నారు, హెచ్ఎండీఏ నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో రాజంపేటచౌరస్తా నుండి ఫిల్టర్ బెడ్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు,ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. రోడ్లు,డ్రైనేజీ,పార్కులు,చెత్త నిర్వహణ వంటి సౌకర్యాలు బలోపేతం అయితే పట్టణాలు మరింత శుభ్రంగా, సురక్షితంగా మారుతాయని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ పాండు, రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం అవ్వండి...

**2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం**

**పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం**

**పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి**

**"ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు**




"ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు.... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు. మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్ లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.... అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, హెల్త్ కేర్ ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, హార్డ్ వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఐటీ, ఐటీఈఎస్, ఏరో స్పేస్, డిఫెన్స్, టెక్స్ టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు, ఇక్కడి ఎకో సిస్టం గురించి వివరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఉత్తమిచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. "తెలంగాణ బ్రాండ్" మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.0, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్) ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామన్నారు.

# భద్రతా నియమాలు ప్రమాదాలనునివారించడానికే...

**డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.**

**ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి.**

**సీఐ వెంకటేష్.**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలతో సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో రోడ్ సేఫ్టీ పైన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ రహదారి భద్రతానియమాలు, ప్రమాదాలనునివారించడానికి తీసుకోవలసిన జాగ్రతలు గురించి ఆటో, లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు,మద్యం సేవించి వాహనం నడపకూడదు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల లైసెన్సు, పొల్యూషన్, ఇన్సూరెన్స్, లేకుండా డ్రైవింగ్ చేయకూడదు. రాంగ్ రూట్ లో వెళ్లకూడదన్నారు,సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు. వాహనాలను జాగ్రత్తగా నడపాలి, ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థలానికి చేర్చాలన్నారు,అతివేగంగా వాహనాలు నడపకూడదు,లైన్ క్రాసింగ్,లెఫ్ట్ సైడ్ నుండి ఓవర్ టేక్ చేయకూడదు,ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలన్నారు,ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ పై కేంద్రం శభాష్...

**- యాప్ ను వచ్చే ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో అమలులోకి తేవాలి - మంత్రి తుమ్మల**
**- రైతులను సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా వారిని ప్రోత్సహించాలి - మంత్రి తుమ్మల**
**- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్ - మంత్రి తుమ్మల**
**- డిపార్ట్ మెంట్లు, కార్పోరేషన్లు వేసే అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి -- మంత్రి తుమ్మల**
**- డిపార్ట్ మెంట్ల వారీగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల**






**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా (ఫెర్టిలైజర్) యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. ఈ రోజు సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా 50 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పట్టించుకోని కేంద్ర ప్రాయోజిత పథకాలను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలనుసారం ఒకొక్కటిగా పునరుద్ధరిస్తోందని, అందులో భాగంగా ఈ సంవత్సరం వివిధ పథకాల క్రింద ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు.

వచ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సన్నాలకు బోనస్ ఇస్తున్నందున, పంటకాలనికి అనుగుణంగా వ్యవసాయశాఖ ద్వారా సన్న వడ్లలో మేలైన వంగడాలను సూచించాలని, రైతులు అట్టి రకాలను ఉత్పత్తి చేసి మంచిధర పొందేటట్లు చూడాలని అన్నారు.

అధికశాతం ఖచ్చితత్వంతో శాటిలైట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంటల శాటిలైట్ మ్యాపింగ్ డేటా రావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాల పంటల శాటిలైట్ మ్యాపింగ్ తో డేటా అందించాలని, డేటా ఫైనలైజ్ చేసేముందు ఒకసారి అధికారులతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖల డిపాజిట్లు ప్రైవేట్ కమర్షియల్ బ్యాంకులలో కాకుండా కో-ఆపరేటివ్ మరియు అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంకులలో చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. అందుకోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు.

ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో కేంద్రం ఇచ్చిన లక్ష్యానికి రెట్టింపు ప్లాంటేషన్ జరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి అన్నారు. తక్కువ పురోగతి ఉన్న ఆయిల్ పామ్ కంపెనీలను రద్దు చేసి, వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు గాని, వేరే ఇతర కంపెనీలకు కేటాయించాలన్నారు. ఆయిల్ పామ్ కంపెనీలకు సంబంధించిన ఖాళీ ప్రదేశాలలో మోడల్ పామ్ అభివృద్ధి చేసి, ఆయిల్ పామ్ రైతుల సందర్శనార్థం ఉంచినట్లైతే, వారికి వచ్చే అనుమనాలను కూడా నివృత్తి చేసుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు.

పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 44 శాతానికి పెంచినట్లైతే టన్ను ఆయిల్ పామ్ ధర 25000 వరకు చేరుకుంటుందని, దాంతో రైతులకు కూడా ఆయిల్ పామ్ పంట వేయలనే కోరిక పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాలలోనే దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు.

రాష్ట్ర అవసరాల కోసం కూరగాయలను ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని, ఈ పరిస్థితి మారాలని మంత్రిగారు అన్నారు. డిమాండ్ కు తగ్గట్టుగా కూరగాయల సాగును ప్రోత్సహించాలని, కూరగాయల సాగులో విజయవంతం అయిన రైతులను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ఇతర రైతులతో మాట్లాడించాలి. గ్రామాలలోనే కాకుండా పట్టణాలలో కూడా అందుబాటులో ఉన్న స్థలాలలో మరియు టెర్రస్ ల మీద కూరగాయలు పండించేలా అవగాహన కల్పించాలని అన్నారు.

రైతులకోసం డిపార్ట్ మెంట్లలో గాని, యూనివర్సిటీలలో గాని మరియు కార్పోరేషన్లలో గాని ఏర్పాటు చేసే ప్రతి కమిటీలలో అధికారులతో పాటు రైతుల ప్రాతినిధ్యం వహించేలా కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా కమటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉన్నట్లైతే రైతుల అవకాశాలు, అవసరాలకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోవచ్చని అన్నారు.

రైతు వేదికల దగ్గర సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. డిపార్ట్ మెంట్లకు సంబంధించి ఉన్న ఖాళీ ప్రదేశాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి, ఉత్పత్తి అయి మిగిలిన కరెంట్ ను గ్రిడ్ కు అమ్ముకొవచ్చని అన్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా రెండు రైతువేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయగా, నెలకు 400 యూనిట్ల వరకు మిగులు కరెంట్ ఉత్పత్తి అవుతుందని అన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, నాూజూా ఎండి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మెక్సికో ప్రతినిధులకు తెలంగాణ సీఈవో ఘన స్వాగతం

హైదరాబాద్/న్యూఢిల్లీ, జనవరి 20:భారత్ మండపం వేదికగా జరుగుతున్న లిఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలెక్షన్ మేనేజ్?మెంట్ (IICDEM--2026)లిలో మెక్సికో ఎన్నికల ప్రతినిధులకు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్?రెడ్డి మంగళవారం ఘన స్వాగతం పలికారు. మెక్సికో అంతర్జాతీయ వ్యవహారాల విభాగాధిపతి శ్రీమతి మారిసా ఆర్లీన్ కాబ్రాల్ పోర్చాస్, ఎన్నికల కౌన్సిలర్ శ్రీమతి నోర్మా ఐరీన్ డే లా క్రూజ్ మగానాలను ఆయన ప్రత్యేకంగా ఆహ్వానించి సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్?రెడ్డి, ప్రత్యేక ఉపకలెక్టర్లు చెన్నయ్య, ప్రసూన పాల్గొన్నారు.ఎన్నికల సంఘం ఆధ్వర్యంలోని IIIDEM నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు జనవరి 21--23 వరకు సాగనుంది. ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డా. సుఖ్?బీర్ సింగ్ సంధు, డా. వివేక్ జోషి ఈ సమావేశాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు.ఈ సదస్సులో 70కి పైగా దేశాల నుంచి సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొంటారు. ఎన్నికల నిర్వహణలో నూతన ఆవిష్కరణలు, అంతర్జాతీయ ప్రమాణాలు, ఉత్తమ విధానాలపై 36 థీమాటిక్ వర్కింగ్ గ్రూపులు లోతైన చర్చలు జరుపుతాయి. భారత ఎన్నికల ప్రక్రియ వైవిధ్యం, సంక్లిష్టతను వివరించే ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు జరుగుతుంది. మొదటి రోజు 'ఇండియా డిసైడ్స్' డాక్యుసిరీస్ ప్రదర్శన జరుగుతుంది. అలాగే ఎన్నికల సమాచారానికి సమగ్ర డిజిటల్ వేదిక ECINETను ఈసీఐ అధికారికంగా ప్రారంభిస్తుంది.

## వేములవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పాత ఆరోగ్య కేంద్రానికి మార్చండి. ప్రభుత్వ విప్ కు డాక్యుమెంట్ రైటర్ల వినతి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్లు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మంగళవారం రోజున కలిసి వేములవాడ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం అద్దె గృహంలో నిర్వహించడం జరుగుతున్నందున సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చే వినియోగదారులకు చాలా ఇబ్బందికర పరిస్థితులు నెలకొని ఉన్నందున, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఓల్డ్ అర్బన్ కాలనీలలో గల పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. వేములవాడ పట్టణంలో సుమారు 60 మంది వరకు డాక్యుమెంట్ రైటర్లు జీవనోపాధి పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, తల్లి మారి అనిల్ యాదవ్, పంపరి నాగరాజు, లింగాల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి:అదనపు కలెక్టర్ పాండు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రంజాన్ పండుగను జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు అన్నారు,మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 2026 రంజాన్ పండుగ ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ పెద్దలు, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సివిల్ సప్లై, వైద్య, విద్యుత్ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్లు పాండు, ఆర్.డి. మాధురి లు సమీక్షాసమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను మంచి వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు,రంజాన్ మాసం మరియు ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా పట్టణాలు, మండలాల్లోని మసీదులు, ఈద్గాలకు వెళ్లే దెబ్బతిన్న అప్రోచ్ రోడ్లను మరమ్మతు చేయాలని, మసీదుల పరిసరాల్లో వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి, అదనపు చెత్త బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు,మసీదుల చుట్టుపక్కల చెత్త సమస్య, వీధి కుక్కల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన వ్యాపారులకు ప్రత్యేక ప్లాస్టిక్ చెత్త సంచులు అందించాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు నిఘా పెంచి శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని పోలీస్ శాఖను ఆదేశించారు,పండుగ మాసంలో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట మొబైల్ ట్రాన్స్?ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు,దీన్?దార్?ఖాన్ మసీదు సంగారెడ్డి, జామియా మసీదు జహీరాబాద్,మసీదు-ఇ-అజీజియా నారాయణఖేడ్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డిమాండ్?కు అనుగుణంగా గ్యాస్ రీఫిల్స్ సరఫరా చేయాలని, అవసరాన్ని బట్టి అదనపు పాల సరఫరా కల్పించాలని సివిల్ సప్లై శాఖను సూచించారు. అలాగే రంజాన్ సందర్భంగా వైద్య సిబ్బంది, అంబులెన్స్?లు అందుబాటులో ఉంచి 24/7 అత్యవసర వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు,పండుగ రోజున పెద్ద సంఖ్యలో భక్తులు ప్రార్థనలకు హాజరవుతారని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు,సంగారెడ్డి జిల్లాలో ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా అధికారులు చేపడుతున్న ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ కమిటీ పెద్దలు సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తాము చేపట్టనున్న ఏర్పాట్ల వివరాలను తెలియజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి విశాలాక్షి, జిల్లా పరిషత్ సీఈవో మరియు జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిని బాల సరోజ, ఎడి ఎలక్ట్రిసిటీ లక్ష్మణ్,జహీరాబాద్ ఆర్డీవో దేవుజా,మున్సిపల్ కమిషనర్లు,వైద్యశాఖ అధికారులు, ముస్లిం సమాజ పెద్దలు మొహమ్మద్ తాహిర్,అలీషా,మొహమ్మద్ షఫీ,మొహమ్మద్ మహబూబ్, సయ్యద్ కమురుద్దీన్,మొహమ్మద్ జావిద్,వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు మొహమ్మద్ యాకూబ్,షేక్ షఫీ,మొహమ్మద్ తాహిర్ ఫషా,మొహమ్మద్ నవాజ్,మొహమ్మద్ అమీర్,తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ముగిసిన బీఆర్ఎస్ కీలక నేత హరీష్‌రావు విచారణ

## ఏడు గంటలకుపైగా ప్రశ్నించిన అధికారులు
## జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తం



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ జనవరి 20 ;ఫోన్? ట్యాపింగ్? కేసులో బీఆర్?ఎస్? కీలక నేత హరీష్?రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్? పోలీస్?స్టేషన్?లో సిట్? అధికారులు దాదాపు ఏడుగంటలకుపైగా ఆయనను విచారించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు విచారణ కొనసాగింది. ఫోన్? ట్యాపింగ్? కేసులో విచారణకు హాజరుకావాలని శనివారం సాయంత్రం సిట్? అధికారులు హరీష్?రావుకు నోటీసులు పంపించడంతో ఆయన ఇవాళ ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్? పోలీస్?స్టేషన్?కు వెళ్లారు. అప్పటి నుంచి సాయంత్రం 6.30 గంటలకు వరకు అధికారులు ఆయనను ప్రశ్నించారు.అయితే విచారణ సందర్భంగా న్యాయవాదులను లోపలికి అనుమతించలేదు. దాంతో బీఆర్?ఎస్? శ్రేణులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దాంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సిట్? అధికారులైన ఏసీపీ వెంకటగిరి, ఎస్పీ రవీందర్?రెడ్డి ఆయనను విచారించారు.కాగా ఈ సందర్భంగా న్యాయవాదులను లోపలికి అనుమతించలేదు. దాంతో బీఆర్?ఎస్? శ్రేణులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకుని ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ తెలంగాణ భవన్ నుంచి జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్?కు బయలుదేరి రావడం తో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.




# ఈ నెల 24న లేదా 27న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్..



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ జనవరి 20 మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘటం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా కలెక్టర్లతో ఎసచవతీతీచసి రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. బుధవారం ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, జిల్లాల కలెక్టర్లతో విసి నిర్వహించనున్నారు. గురువారం ఉమ్మడి నల్గొండ, మహబూబ్?నగర్, కలెక్టర్లతో, ఈ నెల 23న రంగారెడ్డి, మేడ్చల్, ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో ఎసచవతీతీచసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి.. ఎన్నికల ఏర్పాట్లు, సన్నద్ధతపై చర్చించనున్నారు. ఈ నెల 24న లేదా 27న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సంబురాలు



హైదరాబాద్ జనవరి 20 భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా.. హైదరాబాద్?లోని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సంబురాలు జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. "జై బీజేపీ" నినాదాలతో పార్టీ కార్యాలయం హోరెత్తింది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సంబురాల్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతం రావు, వేముల అశోక్, బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు, తదితరులు పాల్గొన్నారు. పార్టీ రిటర్నింగ్ ఆఫీసర్, రాజ్యసభ సభ్యులు డా. కే. లక్ష్మణ్ చేతుల మీదుగా నితిన్ నబీన్ గారు జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సర్టిఫికేట్?ను స్వీకరించారు.45 ఏళ్ల వయసులోనే భారతీయ జనతా పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం బిజెపిలోనే సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రంలోని బంకిపుర్ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీ నితిన్ నబీన్ గారు, పార్టీ కోసం నిరంతరం పనిచేసిన అంకితభావంతో ఈ కీలక బాధ్యతను చేపట్టడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.."45 ఏళ్ల వయసులోనే నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం భారతీయ జనతా పార్టీలో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ కాంగ్రెస్, బీఆరచవతీతీచస్ వంటి పార్టీలన్నీ కుటుంబ పార్టీలే. ఇతర ప్రాంతీయ పార్టీల పరిస్థితి కూడా అదే. అక్కడ పదవులు వంశపారంపర్యంగా, సీల్డ్ కవర్?లో నిర్ణయిస్తారని అన్నారు.భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఒక సామాన్య కార్యకర్త కూడా కేంద్రమంత్రిగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ అధ్యక్షుడిగా ఎదిగే అవకాశం ఉంది. బూత్ స్థాయి అధ్యక్షుడే దేశ పార్టీ అధ్యక్షుడయ్యే అవకాశం బిజెపిలోనే ఉంది. ఇది నిజమైన ప్రజాస్వామ్యమని ఆయన గుర్తుచేశారు.భారతదేశంలో 30 కోట్లకు పైగా యువత ఉంది. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి. ఇతర పార్టీల్లో యువతకు అవకాశాలు లేకుండా కుటుంబం, డబ్బే పనిచేస్తాయి. కానీ బిజెపి యువతకు, సామాన్య కార్యకర్తలకు అవకాశాలు ఇస్తుందని,.. నితిన్ నబీన్ ఎన్నిక అదే స్పష్టం చేస్తోందని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.అలాగే, నితిన్ నబీన్ నాయకత్వంలో, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని, తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేసి, ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కి గెలుపు కానుకగా ఇవ్వడం ప్రతి బిజెపి కార్యకర్త కర్తవ్యమని డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల విషయంలో వాహనదారులకు భారీ ఉపశమనం

## రోడ్లపై వాహనాలను ఆపి పెండింగ్ చలాన్లు ఉన్నాయని పోలీసుల బలవంతపు వసూళ్ళు
## వాహనదారులు తమంతట తాముగా చెల్లిస్తేనే తీసుకోవాలి
## ..లేదంటే చట్టపరమైన నోటీసులు జారీ చేయాలి
## పోలీసులు వాహనాల తాళాలు లాక్కోవడం లేదా వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దు
## మోటారు వాహనాల చట్టంలోని ఏ సెక్షన్ ప్రకారం వేశారో స్పష్టంగా పేర్కొనాలి
## ట్రాఫిక్ పోలీసులకు రాష్ట్ర హైకోర్ట్ కోర్టు ఆదేశాలు జారీ





**ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల విషయంలో తెలంగాణ హైకోర్టు వాహనదారులకు భారీ ఉపశమనం కలిగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.రోడ్లపై వాహనాలను ఆపి పెండింగ్ చలాన్లు ఉన్నాయనే నెపంతో పోలీసుల బలవంతపు వసూళ్లను హైకోర్టు తప్పుపట్టింది. వాహనదారులు తమంతట తాముగా చెల్లిస్తేనే తీసుకోవాలని, లేదంటే చట్టపరమైన నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేసింది. తనిఖీల సమయంలో పోలీసులు వాహనాల తాళాలు లాక్కోవడం లేదా వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని కోర్టు ఆదేశించింది. ఇలా చేయడం పౌరుల హక్కులకు భంగం కలిగించడమేనని అభిప్రాయపడింది.చలాన్ విధించినప్పుడు అది ఏ నిబంధన కింద, మోటారు వాహనాల చట్టంలోని ఏ సెక్షన్ ప్రకారం వేశారో స్పష్టంగా పేర్కొనాలని గతంలోనే కోర్టు సూచించింది. కేవలం ఫోటో తీసి జరిమానా వేయడం కాకుండా, నిబంధనల ఉల్లంఘనపై స్పష్టత ఉండాలని పేర్కొంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన భారీ డిస్కౌంట్లపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇలా రాయితీలు ఇవ్వడం వల్ల ప్రజల్లో చట్టం పట్ల భయం పోతుందని, క్రమశిక్షణా రాహిత్యం పెరుగుతుందని వ్యాఖ్యానించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్లు వసూలు చేస్తున్నారని హైకోర్టులు పిటిషన్ దాఖలైంది. దీనిపై లాయర్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. దీంతో ట్రాఫిక్ పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## సింగరేణిలో బిఆర్ఎస్ యాంలో జరిగిన అవకతవకల గురించి ఎంక్వైరీ జరగాలి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



న్యూఢిల్లీ జనవరి 20 సింగరేణిలో బిఆర్ఎస్ ా యాంలో జరిగిన అవకతవకల గురించి ఎంక్వైరీ జరగాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. రాష్ట్ర మంత్రుల మధ్య గొడవలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నైనీ బ్లాక్ లో ఏం జరిగింతో తెలంగాణ ప్రజలకు తెలియాలని, అన్నింటిపైనా సమగ్ర విచారణ జరగాలని కోరారు. ప్రభుత్వం ఏ దర్యాప్తు సంస్థకిచ్చినా బిఆరచవతీతీచస్ ప్రభుత్వం నుంచి మొదలు పెట్టాలని, టెండర్లు ఎవరికి ఇచ్చారు.. ఎందుకు క్యాన్సిల్ చేశారని.. అన్ని బయటపెట్టాలని అన్నారు. రెండేళ్లైనా ఫోన్ ట్యాపింగ్ లో ఇంకా దర్యాప్తు జరుగుతూనే ఉందని, రాజకీయ నేతలు ఎవరిని అరెస్టు చేశారు? అని రాంచందర్ ప్రశ్నించారు. బెంగాల్ లో పరిస్థితులు వేరు, తెలంగాణలో పరిస్థితులు వేరు.. సింగరేణి అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ అంతా రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలియజేశారు. ఒక్క ఉద్యోగిని కూడా కేంద్రప్రభుత్వం నియమించలేదని, అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ లేదు కాబట్టి కేంద్రం ఏం చేయలేదని రాంచందర్ రావు పేర్కొన్నారు.

## సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించండి..
## కిషన్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



హైదరాబాద్ జనవరి 20 సింగరేణి బొగ్గు కుంభకోణంపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్?రావు లేఖ రాశారు. బామ్మర్ది సృజన్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ కుంభకోణంపై సీబీఐ విచారణ చేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సిట్ విచారణకు హాజరయ్యే ముందు ఆ లేఖను మీడియా సాక్షిగా హరీశ్?రావు విడుదల చేశారు.

లేఖలోని ముఖ్యాంశాలు.

టెండర్లలో నిబంధనల మార్పు: 2024లో తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత, సింగరేణిలో టెండర్లలో పాల్గొనడానికి "సైట్ విజిట్ సర్టిఫికేట్" అనే కొత్త నిబంధనను తప్పనిసరి చేశారు. ఈ విధానం సింగరేణి చరిత్రలో గతంలో లేదని, కోల్ ఇండియా లేదా వెస్ట్రన్ కోల్?ఫీల్డ్స్ వంటి సంస్థలు కూడా దీనిని అనుసరించడం లేదని హరీశ్?రావు లేఖలో పేర్కొన్నారు.అధిక ధరలకు కాంట్రాక్టులు: గత బీఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో తక్కువ ధరలకు (-7% నుండి -20% వరకు) ఖరారైన టెండర్లను రద్దు చేసి, కొత్త విధానంలో అధిక ధరలకు (ం7% నుండి ం10% వరకు) కాంట్రాక్టులను కట్టబెడుతున్నారని, దీనివల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు.డీజిల్ కొనుగోలు విధానం: గతంలో ఐఓసీఎల్ (×ూజూ) నుంచి నేరుగా బల్క్ డీజిల్ కొనుగోలు చేసే పద్ధతిని నిలిపివేసి, ఆ బాధ్యతను కాంట్రాక్టర్లకు బదిలీ చేశారు. దీనివల్ల ప్రాజెక్టు వ్యయం పెరగడమే కాకుండా, అదనంగా +ూ భారం పడుతోందని, ఇది సంస్థ ఆర్థిక ప్రయోజనాలకు విరుద్ధమని తెలిపారు.శాశ్వత సీఎండీని ఎందుకు నియమించరు: గత రెండేళ్లుగా సింగరేణికి శాశ్వత సీఎండీ (జవీణ) లేరని, కేవలం ఇన్-ఛార్జ్ ఏర్పాటుతోనే నడుస్తోందని హరీశ్ రావు గుర్తుచేశారు. ఈ నాయకత్వ శూన్యత వల్ల సంస్థలో మానిటరింగ్ బలహీనపడి, ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర డైరెక్టర్ల మౌనం: సింగరేణి బోర్డులో ఉన్న కేంద్ర ప్రభుత్వ నామినేటెడ్ డైరెక్టర్లు, నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా మౌనంగా ఉండటంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు,. ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆయన పేర్కొన్నారు.సీబీఐ విచారణకు డిమాండ్: ఈ అక్రమాలపై అంతర్గత లేదా రాష్ట్ర ప్రభుత్వ విచారణ సరిపోదని, కేవలం సీబీఐ (జదీ×) విచారణ ద్వారానే వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన కోరారు. 2024 తర్వాత తీసుకున్న టెండర్లు మరియు పాలసీ నిర్ణయాలన్నింటిపై విచారణ జరిపించాలని ఆయన కేంద్ర మంత్రిని డిమాండ్ చేశారు.

# హరీష్ తో మొదలై... కేసీఆర్ తో ముగుస్తుందా



హైదరాబాద్, జనవరి 20, సీఎం రేవంత్ రెడ్డి గులాబీ పార్టీ గద్దెలు మొత్తం కూలాలని ఇటీవల వ్యాఖ్యలు చేశారు. గులాబీ పార్టీని వంద మీటర్ల లోతులో పాతిపెట్టాలని పిలుపునిచ్చారు. ఆ వ్యాఖ్యలు ఏదో రాజకీయ వ్యవహారంలో చేసినవని అందరూ అనుకున్నారు. కానీ, ముఖ్యమంత్రి వ్యాఖ్యల వెనుక లోతైన వ్యవహారం ఉందని ఇప్పుడు అందరికీ అర్థమవుతోంది.ఖమ్మం సభలో రేవంత్ రెడ్డి ఆవేశంగా మాట్లాడారు. ఆ తర్వాత ఒక్కరోజు గ్యాప్ లోనే ఆ పరిణామాలు ఎలా ఉంటాయో గులాబీ పార్టీకి అర్థమైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం మరోసారి ఆక్టివ్ అయింది. ఈసారి మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఆయన విచారణకు హాజరు అయ్యారు. సోమవారం రాత్రి సీఆర్పీఎస్ సెక్షన్ 160 కింద ఆయనకు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు అధికారులు ఎదుట హరీష్ రావు హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఏసిపి వెంకటగిరి ఈ నోటీసులను హరీష్ రావుకు అందించారు.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ టాపింగ్ జరిగిందని పదేపదే రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. చివరికి కేసీఆర్ కుమార్తె కూడా ఫోన్ టాపింగ్ జరిగిందని చెబుతున్నారు. తన భర్త ఫోన్ ను కూడా వదిలిపెట్టకుండా దుర్మార్గంగా వ్యవహరించారని కవిత ఆరోపించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఫోన్ టాపింగ్ వ్యవహారంపై వేగంగా అడుగులు వేస్తోంది. ఫోన్ టాపింగ్ వల్ల గత ప్రభుత్వ పెద్దలు ఎలాంటి ప్రయోజనాలు పొందారు? నాటి ప్రభుత్వ పెద్దల కోసం పనిచేసిన వారు ఎలాంటి ఫలితాన్ని ఆశించారు? అనే విషయాలను బయట పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం కృషి చేస్తుంది.హరీష్ రావు కు సిట్ నోటీసు ఇవ్వడం సంచలనం కలిగించింది. ఈ కేసులో ముందుగా హరీష్ రావును, ఆ తర్వాత కేటీఆర్ ను, అనంతరం కేసీఆర్ ను విచారణకు పిలుస్తారని తెలుస్తోంది. విచారణ అనంతరం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏం చేస్తుంది అనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే చాలామందిని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించింది. విచారణలో సేకరించిన సమాచారం తర్వాత హరీష్ రావుకు నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. హరీష్ రావును విచారించి స్టేట్మెంట్ రికార్డు చేస్తారని తెలుస్తోంది.గతంలోనే తనకు నోటీసులు అందుతాయని హరీష్ రావు చెప్పారు.. పంచాయతీ ఎన్నికలకు ముందు ఫార్ములా ఈ కారు రేసులో కేటీఆర్ కు నోటీసులు ఇచ్చారని.. ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో తనకు కూడా ఇస్తారని హరీష్ రావు చెప్పారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండదని.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాత్రమే అది జరుగుతుందని హరీష్ రావు గతంలోనే వ్యాఖ్యానించారు.. ఇక ఈ వ్యవహారంలో ముందు నుంచి కూడా కేసీఆర్ పేరు వినిపిస్తోంది. త్వరలోనే ఆయనను విచారిస్తారని.. దానికంటే ముందు నోటీసులు పంపిస్తారని ప్రచారం జరుగుతోంది.

# నేరగాళ్లపట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలి
# అంబర్ పేట్ ఎస్ హెచ్ ఓ కిరణ్ కుమార్



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ జనవరి 20 ;)సైబర్ నేరగాళ్లపట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలని అంబర్ పేట్ ఎస్ హెచ్ ఓ కిరణ్ కుమార్ హెచ్చరించారు.. ఎం సి హెచ్ గ్రౌండ్ లో పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ పాట్లడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం లేచి రోడ్లను శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. సోషల్ మీడియాలో లింకులు ఓపెన్ చేయకూడదని దానివల్ల డబ్బులు పోగొట్టుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ కౌశిక్ , ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే గెస్టులు వీరే

న్యూఢిల్లీ, జనవరి 20, (న్యూస్ పల్స్) ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా కర్తవ్య పథ్‌లో 77వ రిపబ్లిక్ డే వేడుకల పరేడ్ ప్రణాళికను రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు.గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న తర్వాత జనవరి 27న న్యూఢిల్లీలో జరిగే 16వ ఇండియా-ఈయూ సమ్మిట్‌లో వారు యూరోపియన్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. అక్కడ వారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుస్తారు. ఇఇ ప్రకటన ప్రకారం.. ఈ శిఖరాగ్ర సమావేశం వాణిజ్యం, భద్రత, రక్షణ, స్వచ్ఛమైన పరివర్తన, ప్రజల మధ్య సంబంధాలపై సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారిస్తుంది.

గణతంత్ర వేడుకల్లో ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, రైతులు, సమాజ నాయకులు సహా వివిధ రంగాల నుండి సుమారు 10,000 మంది ప్రత్యేక అతిథులు పరేడ్‌ను వీక్షిస్తారని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ వివరించారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రిత్వ శాఖల నుండి మొత్తం 30 శకటాలు పాల్గొననున్నాయి. ఇవి స్వేచ్ఛ, స్వావలంబన ఇతివృత్తాలను ప్రదర్శిస్తాయి. తొలిసారిగా భారత సైన్యం యాంత్రిక, అశ్వికదళ స్తంభాలతో సహా దశలవారీ యుద్ధ శ్రేణి నిర్మాణాన్ని ప్రదర్శిస్తుంది, అయితే ఫ్లై-పాస్ట్‌లో ఫైటర్ జెట్‌లు, హెలికాప్టర్ల నిర్మాణాలు ఉంటాయి. దాదాపు 2,500 మంది సాంస్కృతిక కళాకారులు జాతీయ గర్వం, పురోగతి ఇతివృత్తాలపై ప్రదర్శనలు ఇస్తారు

# రైతులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

హైదరాబాద్, జనవరి 20, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వస్తోంది. దీనిలో భాగంగానే రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకాన్ని కొనసాగిస్తుండగా.. ఇటీవల సబ్సిడీపై యంత్రాలను కొనుగోలు చేసే విధంగా మరో పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై కొనుగోలు చేసేందుకు వీలు ఉంటుంది. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండల వ్యవసాయ శాఖ ద్వారా పలు యంత్రాలను సబ్సిడీలో విక్రయించేందుకు దరఖాస్తులను ఆహ్వానించారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని ముమ్మరంగా అమలు చేస్తోంది. సాగు పనుల్లో కూలీల కొరతను అధిగమించడంతో పాటు.. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పనులు పూర్తి చేసేందుకు వీలుగా రైతులకు భారీ సబ్సిడీలను అందిస్తోంది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండల వ్యవసాయ శాఖ ద్వారా అర్హులైన రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయనున్నారు. ప్రస్తుత విడతలో ప్రభుత్వం ప్రధానంగా రోటోవేటర్లు, స్ప్రేయర్లపై సబ్సిడీని ప్రకటిస్తోంది. రైతులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో వీటిపై రాయితీలు కల్పిస్తున్నారు.రోటోవేటర్.. పొలం దున్నడానికి ఉపయోగపడే రోటోవేటర్ కొనుగోలుపై 50,000 రూపాయల వరకు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది. దీనిపై దాదాపు 50 శాతం వరకు రాయితీ కల్పిస్తారు. పురుగుల మందుల పిచికారీ కోసం ఉపయోగించే ఆధునిక హోండా కంపెనీ స్ప్రేయర్లపై 10,000 రూపాయల రాయితీ లభిస్తుంది.ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకునే రైతులు కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా సాగు భూమి కనీసం ఒక ఎకరం అంతకంటే ఎక్కువ కలిగి ఉండాలి. రోటోవేటర్ కోసం దరఖాస్తు చేసే రైతులకు సొంతంగా ట్రాక్టర్ ఉండాలి. ఆ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రం తప్పనిసరిగా రైతు పేరు మీద లేదా భార్య/భర్త పేరు మీద ఉండాలి.ట్రాక్టర్ ఆర్సీ కేవలం వ్యవసాయ అవసరాల కోసం మాత్రమే నమోదై ఉండాలి. కమర్షియల్ లేదా రవాణా విభాగంలో నమోదైన ట్రాక్టర్లకు ఈ రాయితీ వర్తించదు. ఆసక్తి గల రైతులు నిర్ణీత గడువులోగా పత్రాలను మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. పట్టాదారు భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (రోటోవేటర్ దరఖాస్తుదారులకు మాత్రమే), బ్యాంక్ ఖాతా వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కొల్లాపూర్ మండల పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ కోరారుదరఖాస్తులు సమర్పించడానికి జనవరి 24వ తేదీని గడువుగా నిర్ణయించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరు కాబట్టి.. రైతులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ పేర్కొంటోంది. భవిష్యత్తులో మరిన్ని పరికరాలను కూడా ఈ రాయితీ జాబితాలో చేర్చే యోచనలో ప్రభుత్వం ఉంది.

# రాసలీలల వీడియో వైరల్..
# కర్ణాటక డీజీపీ పై సస్పెన్షన్ వేటు



బెంగళూరు కర్ణాటక సీనియర్ ఐపిఎస్, డీజీపీర్యాంక్ అధికారి రామచంద్రరావుపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయనకు సంబంధించిన కొన్ని అభ్యంతరకర వీడియోలు వైరల్ కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. తన ఆఫీసులోనే మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. క్రమశిక్షణ ఉల్లంఘన కింద సర్వీస్ నుంచి తొలగిస్తూ విచారణకు ఆదేశించింది. అయితే ఈ వీడియోలు మార్ఫింగ్ చేసినవని రామచంద్రరావు వాదిస్తున్నారు.

# అన్నమయ్య జిల్లా మదనపల్లి స్కూల్ అనుమతికి 45,000 లంచం
# తీసుకుంటుంటే పట్టుకున్నాం : ఎసిబీ డిఎస్పీ



అన్నమయ్య మదనపల్లె లో గుర్రంకొండ ఏబీసీ స్కూల్ కరస్పాండెంట్ శేషాద్రినాయుడు దగ్గర సోమవారం రూ.45వేలు లంచం తీసుకుంటుంటే పట్టు కున్నామని కడప ఎసిబీ డిఎస్పీ సీతారామారావు, సిఐ నాగరాజా తెలిపారు. స్కూల్ అనుమతికి బాధితుడు మదనపల్లి డీవైఈవో కు ధరఖాస్తు చేశాడని.. ఫైల్ ను పాస్ చేయడానికి జిల్లా విద్యాశాఖ సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాష అలియాస్ మున్నా, ఆ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రూ.45వేలు లంచం డిమాండ్ చేయడం జరిగిందన్నారు. సోమవారం సాయంత్రం లంచం తీసుకొంటూ ఉండగా.. నిందితుల్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు.

# అమెరికాలో లీడర్‌షిప్ పాఠాలు నేర్చుకోనున్న సీఎం

హైదరాబాద్, జనవరి 20, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో '21వ శతాబ్దం కోసం నాయకత్వం' అనే ప్రత్యేక కోర్సులో చేరనున్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు తర్వాత, జనవరి 25 నుంచి 30 వరకు జరిగే ఈ ఇంటెన్సివ్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటారు. క్లిష్టమైన సమస్యల పరిష్కారం, ప్రజలను ప్రభావితం చేయడం వంటి అంశాలపై శిక్షణ ఉంటుంది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థిగా కొత్త అవతారం ఎత్తనున్నారు. క్లాసులకు వెళ్లి శ్రద్ధగా పాఠాలు విననున్నారు. విజ్ఞాన సముపార్జన కోసం ఆయన మళ్లీ స్టూడెంట్‌గా మారాలని నిర్ణయించుకున్నారు. అమెరికాలోని ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ వేదికగా నిర్వహించే '21వ శతాబ్దం కోసం నాయకత్వం' అనే ప్రత్యేక కోర్సులో ఆయన చేరనున్నారు. మేడారం పర్యటనను విజయవంతంగా ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్.. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో కాసేపటి క్రితం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు బయలుదేరారు. అక్కడ జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు ముగిసిన అనంతరం.. జనవరి 23న ఆయన నేరుగా అమెరికాకు వెళ్తారు. మసాచుసెట్స్‌లోని హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ క్యాంపస్‌లో జనవరి 25 నుంచి 30 వరకు జరిగే స్పెషల్ క్లాసులకు రేవంత్ రెడ్డి హాజరవుతారు. వారం రోజుల పాటు సాగే ఈ ఇంటెన్సివ్ లెర్నింగ్ ప్రోగ్రామ్ ముగిసిన తర్వాత.. యూనివర్సిటీ నుంచి సర్టిఫికేట్ అందుకుని ఫిబ్రవరి 2న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారుహార్వర్డ్ కెన్నెడీ స్కూల్-ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ విభాగం ఈ కోర్సును అత్యంత అనుభవజ్ఞులైన నాయకుల కోసం రూపొందించింది. ఇది కేవలం సిద్ధాంతాలకు పరిమితం కాకుండా.. నిజ జీవితంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తుంది. అనిశ్చిత పరిస్థితులు, రాజకీయ మార్పులు, విభేదాలను సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి? కేవలం అధికారం ద్వారా కాకుండా.. పనితీరు, వ్యక్తిత్వంతో ప్రజలను ఎలా ప్రభావితం చేయాలి ప్రజలను కొత్త ఆలోచనల వైపు, సామాజిక మార్పు వైపు ఎలా ప్రేరేపించాలి ? అంశాలపై ప్రత్యేక తరగతులు ఉంటాయి. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్స్, రియల్-లైఫ్ లీడర్‌షిప్ సవాళ్లపై లోతైన విశ్లేషణ ఉంటుంది.రాజకీయ నాయకులు, ప్రభుత్వ సీనియర్ అధికారులు, అంతర్జాతీయ కంపెనీల సీఈవోలకు మాత్రమే ఈ కోర్సులో ప్రవేశం ఉంటుంది. ఈ తరహా శిక్షణ ద్వారా రాష్ట్ర పాలనలో మరిన్ని వినూత్న మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. వ్యక్తిగత నాయకత్వ శైలిని ఆత్మపరిశీలన చేసుకునేందుకు.. అంతర్జాతీయ స్థాయి నాయకులతో నెట్‌వర్కింగ్ పెంచుకునేందుకు ఈ వేదిక ఉపయోగపడనుంది. ఇండియా నుంచి ఈ తరహా కోర్సుకు ప్రత్యక్షంగా హాజరై అభ్యసించనున్న తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కావడం గమనార్హం. కోర్సు ముగిశాక సీఎం రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్‌కు ఫిబ్రవరి 2న చేరుకోనున్నారు.

# ఆన్ లైన్ కే గులాబీ పరిమితమా

హైదరాబాద్, జనవరి 20, తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య క్షేత్రస్థాయి పోరాటం విషయంలో స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటికే ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టగా, బీఆర్ఎస్ మాత్రం కేవలం ప్రకటనలకే పరిమితమవుతోంది.నెల రోజుల క్రితం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి, పదిహేను రోజుల్లో మూడు జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వస్తుందని అందరూ భావించారు. కానీ, ఆ గడువు ముగిసి నెల రోజులు గడుస్తున్నా, ఆ సభల ఊసే ఎత్తకపోవడం పార్టీ క్యాడర్‌కూ ఇబ్బందికరంగానే మారింది. కేసీఆర్ ప్రకటన తర్వాత క్షేత్రస్థాయిలో ఎలాంటి కదలిక లేకపోవడంతో, ద్వితీయ శ్రేణి నాయకత్వం , కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై రోడ్డెక్కి పోరాడాల్సిన సమయంలో, కేసీఆర్ మౌనం దాల్చడం బీఆర్ఎస్ వ్యూహకర్తలను కూడా ఆలోచనలో పడేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కార్యాచరణలో అత్యంత చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే జిల్లాల పర్యటనలు ప్రారంభించిన ఆయన, వచ్చే నెలలో తొమ్మిది జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పాలమూరులో ట్రిపుల్ ఐటీ శంకుస్థాపన, మేడారంలో కేబినెట్ భేటీ వంటి నిర్ణయాల ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్తూనే, రాజకీయంగా కూడా మైలేజ్ పొందే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తుండటంతో కాంగ్రెస్ శ్రేణులు పూర్తిస్థాయి ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిపోయాయి.బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం సోషల్ మీడియా విమర్శలు, ప్రెస్ మీట్లు , ట్విట్టర్ వేదికగా చేసే ఆరోపణలకే పరిమితం అవుతోంది. కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు నిత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నప్పటికీ, అది కేవలం డిజిటల్ వేదికలకే పరిమితం కావడం వల్ల సామాన్య ఓటరుపై దాని ప్రభావం తక్కువగా ఉంటోంది. రాజకీయాల్లో కంటికి కనిపిస్తేనే ఓటు అనే సూత్రం బలంగా ఉంటుంది. రేవంత్ రెడ్డి జనంలోకి వెళ్తుండగా, బీఆర్ఎస్ నేతలు ఇళ్లకే పరిమితమవ్వడం ఆ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో చేటు తెచ్చే ప్రమాదం ఉంది.మున్సిపల్ ఎన్నికలు అనేవి స్థానిక సమస్యలు, నేరుగా ఓటరుతో ముడిపడి ఉన్నవి. ఇక్కడ భావోద్వేగాల కంటే నాయకుల చురుకుదనం ముఖ్యం. రేవంత్ రెడ్డి దూకుడును అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ కేవలం ఆరోపణలతో సరిపెట్టకుండా, కేసీఆర్ చెప్పినట్లుగా బహిరంగ సభల ద్వారా ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో, అధికార యంత్రాంగం , సంక్షేమ పథకాల జోరుతో దూసుకుపోతున్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం గులాబీ దళానికి కత్తిమీద సామే అవుతుంది. ప్రకటనలకు.. ఆచరణకు మధ్య ఉన్న ఈ అంతరం బీఆర్ఎస్ ఓటు బ్యాంకును దెబ్బతీసే అవకాశం ఉంది. రాజకీయాల్లో టైమింగ్ చాలా ముఖ్యం. రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల వేటను ప్రారంభించిన తరుణంలో, బీఆర్ఎస్ ఇంకా సభల ముహూర్తాల కోసమే ఎదురుచూస్తుండటం ఆ పార్టీ బలహీనతను సూచిస్తోంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు బీఆర్ఎస్ తన పంథాను మార్చుకోకపోతే, పట్టణ ఓటర్లు అధికార పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.


## జియోట్యాగింగ్‌తో తప్పిపోయిన వారి చెక్

వరంగల్, జనవరి 20, దక్షిణ భారత కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి సరికొత్త సాంకేతిక సొబగులను అద్దుకుంటోంది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహా జాతర కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ముందెన్నడూ లేని విధంగా కృత్రిమ మేధ (ఏఐ) పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్నాయి. భద్రతా ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, జాతర ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు.జాతరలో భద్రతను పర్యవేక్షించేందుకు 'మేడారం 2.0'లో భాగంగా 'టీజీ-క్వెస్ట్' అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. దాదాపు 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన దట్టమైన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీగా ఉండే రహదారులపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంచుతాయి. కేవలం డ్రోన్లే కాకుండా.. ఆకాశంలో ఎగిరే హీలియం బెలూన్లకు పాన్-టిల్ట్-జూమ్ కెమెరాలను అమర్చారు. ఇవి అత్యంత ఎత్తు నుంచి కూడా రద్దీని విశ్లేషించి, తొక్కిసలాట జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ అత్యాధునిక నిఘా నీడలో విధులు నిర్వహించనున్నారు.

గత జాతరలో సుమారు 30 వేల మంది వరకు తప్పిపోయిన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. ఈసారి వొడాఫోన్-ఐడియా సహకారంతో 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను సిద్ధం చేశారు. పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ కలిగిన జియోట్యాగ్‌లను కడతారు. ఒకవేళ ఎవరైనా తప్పిపోతే, ఈ ట్యాగ్‌ను స్కాన్ చేయడం ద్వారా వారి పూర్తి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేస్తున్నారు. తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు.జాతరలో శాంతిభద్రతల కోసం 12 ప్రత్యేక క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఆసుపత్రి ప్రాంగణాలు, పార్కింగ్ స్థలాల వద్ద ముఖ గుర్తింపు సాంకేతికత ద్వారా పాత నేరస్థులను ఇట్టే పసిగట్టవచ్చు. అలాగే అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్-టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు.

భక్తుల సౌకర్యార్థం 2,000 ఎకరాల్లో 37 పార్కింగ్ ప్రదేశాలు, 50కి పైగా అనౌన్స్‌మెంట్ పాయింట్లు అందుబాటులో ఉంటాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ గద్దెల ప్రాంగణాన్ని పునఃప్రారంభించి, పైలాన్‌ను ఆవిష్కరించారు. కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలను దర్శించుకున్న సీఎం.. తన మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వనదేవతల దర్శనం ప్రశాంతంగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## పూరికి కలిసి రాని కాలం




హైదరాబాద్, జనవరి 20, బద్రి సినిమాతో దర్శకుడిగా తన కెరియర్ ను స్టార్ట్ చేసిన డైరెక్టర్ పూరి జగన్నాథ్?బద్రి మూవీ ఇచ్చిన సక్సెస్ తో తనకంటూ ఒక ఐడెంటిటిని క్రియేట్ చేసుకున్నాడు. వరుసగా సినిమాలను చేస్తూ స్టార్ డైరెక్టర్ గా ఎదిగాడు. ప్రస్తుతం ఇండస్ట్రీ లో ఉన్న స్టార్ హీరోలందరికి ఆయన సక్సెస్ లను అందించాడు. స్టార్ హీరోల అభిమానులకు కూడా పూరి జగన్నాథ్ అంటే రెస్పెక్ట్ పెరిగింది. చాలామంది హీరోల అభిమానులు సైతం అతని ఫ్యాన్స్ గా మారిపోయారు. అలాంటి పూరి జగన్నాథ్ గత కొద్దిరోజుల నుంచి సరైన సక్సెస్ ని సాధించడంలో తడబడుతున్నాడు. ఇక ప్రస్తుతం విజయ్ సేతుపతితో చేస్తున్న 'స్లమ్ డాగ్' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. ఇక ఈ సినిమా విజయ్ సేతుపతికి అనుకున్న విజయాన్ని సాధించి పెడుతుందా? లేదా అనేది తెలియాలంటే మాత్రం మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే?ఈ సినిమాతో సక్సెస్ వస్తేనే పూరి జగన్నాథ్ కి స్టార్ హీరోల నుంచి అవకాశాలు వచ్చే ఛాన్సులైతే ఉన్నాయి. ఒకవేళ ఈ సినిమా తేడా కొడితే మాత్రం పూరి జగన్నాథ్ షెడ్డు కి వెళ్లి పోవాల్సిందే అంటూ మరి కొంతమంది కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఏది ఏమైనా కూడా అతను ఇంతకుముందు ఎలాగైతే కసిగా సినిమాలు తీసేవాడో అలాంటి కసి ఇప్పుడు కనిపించడం లేదు.ఒకవేళ ఆయన మరోసారి అలా ఫోకస్ తో సినిమాలను చేస్తే ఇప్పటికి కూడా సూపర్ సక్సెస్ లను సాధించే అవకాశం ఉంది. నిజానికి అతని కంటే తక్కువ టాలెంట్ ఉన్నవారు సైతం సినిమాలను ఈజీగా సక్సెస్ ఫుల్ గా నిలుపుతున్నారు. పూరి జగన్నాథ్ కేవలం సినిమా మీద ఫోకస్ చేయకపోవడం వల్లే అలా ఆయన సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయి అంటూ మరికొంతమంది కామెంట్లు చేస్తున్నారు?ఏది ఏమైనా కూడా పూరి జగన్నాథ్ మరోసారి రాణించాలి అంటే మాత్రం స్లమ్ డాగ్ సినిమాతో తప్పకుండా సూపర్ సక్సెస్ ని సాధించాలి. అది ఏ మాత్రం తేడా కొట్టిన కూడా అతని కెరియర్ అనేది ముగిసిపోవడం పక్కా అంటూ మరి కొంతమంది కామెంట్లు చేస్తున్నారు?

## ఆధునికత తో పాటు సంప్రదాయం...

వరంగల్, జనవరి 20, మేడారం జాతర తెలంగాణలో ములుగు జిల్లాలో ఓ చిన్న గ్రామమైన మేడారంలో రెండేళ్లకోసారి జరిగే భారీ గిరిజన ఉత్సవం. సమ్మక్క, సారలమ్మ అనే ఇద్దరు దేవతలను పూజించే వేడుక. ఈ దేవతలు గిరిజనులకు ధైర్యం, రక్షణ, ప్రకృతికి సంబంధించిన చిహ్నాలుగా పూజలందుకుంటున్నారు. ఈ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా పేరొందింది. కేవలం గిరిజనులు, తెలంగాణవాసులు మాత్రమే కాదు చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు

తొలినాళ్లలో జాతర ఎలా జరిగేది?

జాతర మూలాలు 13వ శతాబ్ధంలో కాకతీయుల కాలానికి చెందినవి. గిరిజన నాయకులు అడవిలో వేటాడుతుండగా ఓ శిశువు (సమ్మక్క) చుట్టూ పులులు రక్షణగా నిలిచి కనిపించాయి. ఈ చిన్నారిని తీసుకెళ్లి పెంచారు గిరిజనులు,ఆ చిన్నారి పెరిగి పెద్దైన తర్వాత పగిడిద్దరాజును వివాహం చేసుకుంది. వారికి సారలమ్మ (సారక్క), నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం. కాకతీయరుద్రుడు కరువు కాలంలో గిరిజనులపై పన్నులు ఆంక్షలు విధించాడు. దీనికి వ్యతిరేకంగా సమ్మక్క, సారలమ్మ నాయకత్వంలో గిరిజనులు తిరుగుబాటు చేశారు. ఆ యుద్ధంలో జంపన్న సంపెంగవాగులో దూకి మరణించాడు..అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. సమ్మక్క సారలమ్మ అడవిలో మాయమయ్యారు. అక్కడ కుకుమ భరిణె కనిపించింది. వారి ధైర్యసాహసాలు గిరిజనుల్లో ఆరాధనా భావాన్ని పెంచాయి. కొన్ని కథల్లో ఇది యుద్ధంకాకుండా ప్రకృతి రక్షణ, ఆధ్యాత్మిక శక్తులకు సంబంధించినదిగా చెబుతారు. ఆరంభంలో ఈ ఉత్సవం గిరిజనులకు మాత్రమే పరిమితమై ఉండేది. 1930కి ముందు బక్కయ్యపేట అనే గ్రామంలో చిన్న చిన్న సమావేశాలుగా జరిగేది. కరువు, స్థలం కొరత కారణంగా ఈ సమావేశాలు 1935లో మేడారానికి మార్చారు

ఆ తర్వాత గిరిజనులుతో పాటూ ఇతర సమాజాల వారు కూడా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ప్రారంభించారు

1990లో ప్రభుత్వం నుంచి జాతరకు గుర్తింపు లభించింది

2012లో మేడారం జాతరు కోటిమంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు

ఇప్పుడు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణగా మారిన మేడారం జాతరను తెలంగాణ కుంభమేళా అని పిలుస్తున్నారుగిరిజన యువత ఈ సంస్కృతిని కాపాడుకుంటూ వేడుక జరుపుకుంటున్నారు. హిందువుల ఆచారాలతో మిళితమై ఉన్నా గిరిజన మూలాన్ని కాపాడుకుంటూ జాతర నిర్వహిస్తున్నారుమేడారం జాతర ఆరంభంలో కేవలం కోయ గిరిజనులు మాత్రమే పాల్గొనేవారు. అడవీ ప్రాంతంలో అతి కొద్దిమంది సందడి మధ్య జాతర సాగేది. సమ్మక్క సారలమ్మను పూజించేందుకు చెట్టు కింద గద్దెలు ఏర్పాటు చేసి పూజించేవారు. సమ్మక్క-సారలమ్మ వీరత్వాన్ని కథల రూపంలో చెప్పుకునేవారు. బెల్లం, కొబ్బరి, జంతుబలులు నివేదించేవారు. ఆటపాటలు, గిరిజన నృత్యాలతో ఆనందంగా జరిగేది జాతర. రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ఎడ్ల బండ్లు కట్టించుకుని వచ్చేవారు. జనవరి ఆఖర్లో లేదంటే ఫిబ్రవరిలో జరుగుతుంటుంది మేడారం జాతర. భారీగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రోడ్లు, నీరు, విద్యుత్, హెలిప్యాడ్లు, బస్ స్టాండ్లు, భద్రత సహా అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది.

దేవతలను అడవి నుంచి గద్దెలపైకి తీసుకురావడం ప్రధాన ఆచారం. ఇందుకోసం కోయబాలుడు ఉపవాసం ఉండి కుంకుమ భరిణె వెతికి గద్దెలపైకి తీసుకొస్తారు. భక్తులు బంగారం ( బెల్లం) తమ బరువుకు సమానంగా నైవేద్యంగా సమర్పిస్తారు.

జంపన్నవాగులో స్నానమాచరిస్తే ధైర్యం పెరుగుతుందని భక్తుల నమ్మకం. జాతర నాలుగు రోజులు ఇసుకేస్తే రాలనంతమంది భక్తులతో నిండిపోతుంది ఆ ప్రాంగణం. గిరిజన సంస్కృతిని, చరిత్రను ప్రతిబింబించే ఈ జాతర ఆధునికత మిళితమైనా ఆత్మను కోల్పోకుండా వైభవంగా జరుగుతోంది.

## ధనికుల కోసం పార్టీల వెతుకులాట

వరంగల్ జనవరి 20, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు కాసులున్నోళ్లకే కౌన్సిలర్ టికెట్ ఇవ్వడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం ధనికులను గుర్తించి వార్డుల వారీగా అభ్యర్థులను ఎంపిక చేయడానికి కసరత్తు మొదలెట్టినట్లు విస్తృతంగా ప్రచా రం సాగుతోంది. ఇంతకాలం పార్టీ జెండాలు మోసిన సామాన్య కార్యకర్తలకు, నాయకులకు పైసల్లేవనే సాకు తో టిక్కెట్ ఇవ్వకుండా 'మొండి చెయ్యి' చూపిస్తూ, పోటీకి నిలబెట్టేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి.చిన్న మున్సిపాలిటీలో అయితే కనీసం 15 లక్షల నుండి 20 లక్షల రూపాయలు ఖర్చు చేసే స్తోమత ఉన్న వారికే టిక్కట్ల కేటాయింపులో మొదటి ప్రా ధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నా యి. ఇక రిజర్వేషన్ల ప్రకారం ఆయా వార్డు కౌన్సిలర్ పదవితోపాటు మున్సిపల్ చైర్ ప ర్సన్ పదవికి ఎన్నికకు రెండు నుంచి మూ డు కోట్లకు తక్కువ కాకుండా ఖర్చు పెట్టే వారిని తెరపైకి తెస్తున్నారు.రాజకీయాల్లో ఇప్పటివరకు ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న వారికి రిజర్వేషన్ల కారణంగా పూ ర్తి చేసే అవకాశం లేని నేతలు తమ స్నే హితులు, బంధు వర్గాన్ని ఎన్నికల బరిలో నిలపడానికి ప్రయత్నాలు మొదలెట్టారు. డబ్బులు ఖర్చు పెట్టే స్థోమత ఉండి రిజర్వేషన్లు అనుకూలంగా ఉన్నవారికి పార్టీల నేత లు అన్ని మేము చూసుకుంటాం.. గెలిపించి పదవిలో కూర్చోబెడతామంటూ 'గాలం' వే స్తున్నట్లు ప్రచారం సాగుతుంది.ఉమ్మడి వ రంగల్ జిల్లాలో 12 మున్సిపాలిటీల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. మేడారంలో నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్లో ఎంత వీలైతే అంత తొందరగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడంతో మున్సిపల్ ఎ న్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలోనైనా రావచ్చనే సంకేతాలు వెలువడ్డాయి. దీనితో అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, వామపక్ష, ఇతర రాజకీయ పార్టీలు మున్సిపల్ ఎన్నికల సంగ్రామంలో విజయం సా ధించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాయి.ఆర్థిక, అంగ బలం, రాజకీయ చతురత కలిగిన నేతలను, గెలుపు గుర్రాలను గుర్తిస్తూ ఎన్నికల బరిలో నిలపడానికి శ్రీకారం చుట్టాయి. పార్టీ గుర్తులతో నిర్వహించే ఎన్నికల నేపథ్యంలో తమ బలాన్ని నిరూపించుకునేందుకు అధికార కాంగ్రెస్ నేతలు ము మ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీలో విజ యం సాధించే బాధ్యతను జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపీ, ఎమ్మెల్యే లు తలకెత్తుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇక బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మున్సిపల్ ఎన్నికలు సెమీఫైనల్ ఎన్నికలుగా పేర్కొనడంతో ఆ పార్టీ కూడా మున్సిపల్ ఎన్నికల విజయానికి తీవ్రంగా కసరత్తు ప్రారంభించింది.ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో ధన బలం ఉన్నవారికి మళ్ళీ ఆయా పార్టీలు టిక్కెట్లు కేటాయించే పరిస్థితి కనిపిస్తుందని సామా న్య నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. తాము టికెట్ల కోసం పెద్ద నేతలను కలిస్తే ఏ మాత్రం డబ్బులు ఉన్నాయేమిటి అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తు న్నారని కొందరు గల్లి స్థాయి నాయకులు ఆవేదన వెళ్లగక్కుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిల ర్ పదవికి కూడా తాము కొరగామా అం టూ ప్రశ్నిస్తున్నారు.

## మంచు వల్ల విమానాల రాకపోకలు ఆలస్యం

గన్నవరం ఐదు రోజుల నుంచి మంచు అధికంగా ఉండటంతో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానాల రాకపోకలు ఆలస్యం అవుతున్నాయి. పరిస్థితి మంగళవారం ఉదయం ఇదే కొనసాగింది. మంగళవారం ఉదయం సింగపూర్ నుంచి 7:45 రావలసిన విమానం 9:00 గంటలకు ఆలస్యం నడుస్తున్నాయి. హైదరాబాదు ఇండిగో విమానాలు గంటకు పైబడి ఆలస్యంగా నడిచాయి . విజయవాడ నుంచి ఢిల్లీ విమానాశ్రయానికి ఈరోజు ఉదయం 9:00 గంటలకు వెళ్ళవల్సిన ఈ ఫ్లైట్ 9:45 గంటలకు ఆలస్యం బయలుదేరా నుంది. అలాగే గన్నవరం నుంచి విశాఖపట్నం ఈరోజు ఉదయం 07 :30 నిముషాలకు వెళ్లాల్సిన విమానం 9:40 నిముషాలకు బయలుదేరనుందని అన్నారు. విమానాల రాకపోకలు ఆలస్యం కావడంతో ప్రయాణికులు కొంతమేర అసౌకర్యానికి గురయ్యారు. 8:15 నిముషాలకు ఢిల్లీ నుంచి విజయవాడ విమానాశ్రయానికి 8:56 నిముషాలకు ఆలస్యం గా చేరుకొనున్నాయి.

## మంత్రుల చుట్టూ వరుస వివాదాలు

హైదరాబాద్, జనవరి 20, రకరకాల ఆరోపణలు.. రకరకాల వివాదాలు.. తెలంగాణ మంత్రుల చుట్టూ కనిపిస్తున్న పరిణామాలు ఇవే.! ఇవిప్పుడు మరింత రచ్చకెక్కాయా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. దీంతో తెలంగాణ రాజకీయం పొగలు కక్కుతోంది. మంత్రుల మధ్య విభేదాలు, వివాదాలు.. ఉన్నతాధికారులకు శాపంగా మారుతున్నాయా? మంత్రుల తీరుపై నిఘా పెట్టిన సీఎం రేవంత్.. పూర్తి స్థాయిలో ఆరా తీయడం స్టార్ట్ చేశారా? అసలేం జరుగుతోంది..జూపల్లి నుంచి ఇప్పుడు భట్టి వరకు.. తెలంగాణలో మంత్రుల చుట్టూ వరుస వివాదాలు కనిపిస్తున్నాయ్. మరికొందరు మంత్రులపై వినిపిస్తున్న ఆరోపణలు.. ఇంకొందరు మంత్రుల మధ్య కనిపిస్తున్న విభేదాలు.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తున్నాయ్. ఈ పరిణామాలు సీఎం రేవంత్‌కు కొత్త తలపోటుగా మారుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ మధ్యే ఓ మంత్రిపై కథనం ప్రసారం కావడం..తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా కాక పుట్టించగా.. ఇప్పుడు ఆ వివాదం కొత్త మలుపు తీసుకుంది. బొగ్గు గనుల వ్యవహారం తెరమీదకు వచ్చింది. మంత్రుల మధ్య విభేదాలకు, లీక్‌లకు కూడా.. బొగ్గు బ్లాక్‌ల వ్యవహారమనే గుసగుసలు వినిపించడం.. కథనాలు రావడంపై ఇప్పుడు తెలంగాణలో కొత్త చర్చ మొదలైంది. ఇది అటు తిరిగి.. డిప్యూటీ సీఎం భట్టి టార్గెట్ అయ్యేలా చేసింది. దీంతో ఆయన స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారు. ఆ గనుల కోసం కొత్తగా టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు.ఇప్పుడు డిప్యూటీ సీఎం మాత్రమే కాదు.. గతంలో మరికొందరు మంత్రుల చుట్టూ ఇలాంటి ఆరోపణలు, వివాదాలే వినిపించాయ్. సీనియర్ ఐఏఎస్ సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య వివాదం.. అప్పట్లో తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టించింది. రిజ్వి తన ఆదేశాలు పట్టించుకోవడం లేదని ఆరోపించిన జూపల్లి.. స్వయంగా ఓ లేఖ రాయడం అప్పట్లో కలకలం రేపింది. ఆ తర్వాత ఈ ఎపిసోడ్‌లో ట్విస్టుల మీద ట్విస్టులు కనిపించాయ్.రిజ్వి వీఆర్ఎస్ ఆమోదించొద్దంటూ సీఎస్‌తో పాటు సీఎంకు జూపల్లి మరో లేఖ రాయడం.. విభేదాలను మరింత బహిర్గతం చేసినట్లు అయింది. ఇక అటు మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు.. హస్తం పార్టీలో కొద్దిరోజుల కింద క్రియేట్ చేసిన తుఫాన్ అంతా ఇంతా కాదు.

సీఎం రేవంత్, సలహాదారు నరేందర్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు..

మాజీ ఓఎస్డీ కోసం టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెళ్లినప్పుడు.. సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కలకలం రేపాయ్. సీఎం రేవంత్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి.. తన తల్లిదండ్రులపై కుట్ర చేస్తున్నారంటూ సుస్మిత ఘాటు విమర్శలు చేశారు. కొండా సురేఖ, మురళికి ఏం జరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీంతో ఇటు కాంగ్రెస్ పార్టీలో.. అటు అధికారవర్గాల్లో తీవ్ర దుమారం రేగింది. ఈ పరిణామాల మధ్య జరిగిన కేబినెట్ భేటీకి కూడా సురేఖ దూరంగా ఉండడం.. విభేదాలను మరింత స్ట్రాంగ్ చేసింది.ఆ తర్వాత కొండా సురేఖ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. దీనికి ముందు.. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటికి.. దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ మధ్య వివాదాలతో.. జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. ఇద్దరు మంత్రుల పంచాయితీ ఢిల్లీ హైకమాండ్ వరకు వెళ్లింది.ఇక మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో.. మంత్రి పొంగులేటికి విభేదాలు ఎప్పటి నుంచో కొనసాగుతున్నాయ్. చివరికి ఓ ప్రభుత్వ భూమి విషయంలో కోర్టులో పిటిషన్ వేసే వరకు వెళ్లింది పంచాయితీ. ఇలా ఒకదాని తర్వాత ఒకరు వివాదాలు తెరమీదకు వస్తుంటే.. ఒకరి తర్వాత ఒకరిపై వరుసగా ఆరోపణలు వినిపిస్తున్నాయ్. కట్ చేస్తే ఎక్కడో పుట్టిన వివాదం.. రకరకాల మలుపులు తిరిగి.. బొగ్గు గనుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చింది. ఈ వ్యవహారంలో డిప్యూటీ సీఎం భట్టి చుట్టూ ఆరోపణలు వినిపించగా.. సీఎం రేవంత్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు.వరుస వివాదాలు, ఆరోపణలు.. ప్రతిపక్షానికి ఆయుధంగా మారి.. పార్టీని ఇరుకున పెట్టేలా కనిపిస్తున్నాయ్. దీంతో సీఎం రేవంత్ వీటిపై నజర్ పెంచినట్లు తెలుస్తోంది. ప్రతీ వ్యవహారంపై పూర్తి స్థాయిలో ఆరా తీస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇక అటు మంత్రులపై వచ్చే ఆరోపణలకు వివరణ కావాలంటే.. తనను అడగాలంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తోంది.

## యాదాద్రి లో మంత్రి కోమటిరెడ్డి పూజలు



యాదాద్రి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ తో కలిసి స్వామి వారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక, ఆశీర్వచనాలు వేద పండితులు అందచేసారు. అంతకు ముందు జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు స్వాగతం పలికారు.

### లింగగూడెం గ్రామ సర్పంచ్ రికౌంటింగ్ వాయిదా

ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సమక్షంలో జరగాల్సిన పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామ సర్పంచ్ రీ కౌంటింగ్ ఈ నెల 27 కు వాయిదా పడింది. కోర్టు ఇచ్చిన ఇంట్రిమ్ ఆర్డర్ తో సంబంధిత అధికారులు పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక బ్యాలెట్ పేపర్లను కోర్టు కి అప్పగించడంతో సర్పంచ్ ఎన్నిక ఓట్ల రీ కౌంటింగ్ నిన్న జరగాల్సి ఉండగా ప్రభుత్వం తరఫున ఏజిపి కొంత సమయం కావాలని కోరటంతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి ఎస్ ఎన్ సుమ బాల ఈ నెల 27 వ తారీఖు కు వాయిదా వేయడం తో ఉత్కంఠంగా ఎదురు చూసిన సర్పంచ్ ఎన్నిక రీ కౌంటింగ్ వాయిదా పడింది

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల అందజేత

# ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలం లోని 62 కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ మంగళవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతి గారితో కలిసి అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ పేదింటి కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా వివాహం చేసిన ప్రతి పేద కుటుంబానికి 1,00,116/- లను అందజేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరింత త్వరగా మంజూరు అవుతున్నాయని, ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందజేసి పేద ప్రజల ఇళ్లల్లో ప్రతిరోజు పండుగ జరిగేలా కృషి చేస్తుందని చెప్పారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..

# సామాజిక కార్యకర్త పొనగంటి మధు..



జమ్మికుంట గత కొద్దిరోజుల క్రితం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో అద్దెకు ఉంటున్న గుజ్జేటి లక్ష్మయ్య, భాషవేన సుశీల ఇండ్లు కరెంటు షాక్ తో పలు సామాగ్రి దగ్ధం కావడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు పర్యటనలో భాగంగా వెళ్లిన సామాజిక కార్యకర్త పొనగంటి మధు, హృదయ విదారకమైన వారి స్థితిగతులను తెలుసుకొని తక్షణ సాయం కింద మంగళవారం పదివేల రూపాయలు వారికి అందజేయడం జరిగింది. వార్డులో ప్రజలు తెలుపుతున్న పలు సమస్యలకు ఎప్పటికప్పుడు తాత్కాలిక పరిష్కారం అందజేస్తూన్న అతనికి వార్డులో పెరుగుతున్న ఆదరణ, వార్డులలో పేర్కొన్న పలు సమస్యలు పరిష్కరించడంలో అతనికి అతనే సాటి అని వార్డు ప్రజలు అతనిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అతని వెంట వార్డు ప్రజలు యువకులు పాల్గొన్నారు..

# ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్‌కు యూఏఈ తోడ్పాటు

## యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో సీఎం చంద్రబాబు భేటీ

## మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుపైనా చర్చ

దావోస్ (స్విట్జర్లాండ్), వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి రోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక-పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ? యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో కలిసి యూఏఈ దుబాయ్ ఫుడ్ క్లస్టర్ పని చేసేందుకు అల్ మార్రీ అంగీకారం తెలిపారు. అలాగే యూఈఏకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామన్నారు. మరోవైపు ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి ముఖ్యమంత్రి వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు..., డీపీ వరల్డ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి..., ఏడీఎన్ఓసీ సంస్థ ద్వారా ఫ్లోటింగ్ స్టోరేజ్, రీగ్యాసిఫికేషన్ యూనిట్ ఏర్పాటు... విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణంపైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ భవిష్యత్‌లో యూఏఈ ప్రభుత్వంతో పాటు ప్రముఖ సంస్థల భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలి

# రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశంలో అదనపు

# కలెక్టర్ గడ్డం నగేష్





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి - 20 (ప్రజాబలం ప్రతినిధి)**సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ 2024--25కు సంబంధించి సీఎంఆర్ డెలివరీకి చివరి తేదీ 16-02-2026, రబీ సీజన్ 2024--25కు సంబంధించిన డెలివరీకి చివరి తేదీ 28-02-2026గా నిర్ణయించినట్లు తెలిపారు. సీఎంఆర్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్ అందజేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా ఎన్డీపిఎల్ మద్యం పట్టివేత

## రూ. 8.15 లక్షల విలువ చేసే 262 మద్యం బాటిల్ల స్వాధీనం

## ఇద్దరిపై కేసు నమోదు.. ,మద్యాన్ని తరలిస్తున్న ఆటో ట్రాలీ సీజ్



సికింద్రాబాద్ తక్కువ ధరల ముసుగులో వచ్చిన మద్యాన్ని తెచ్చి పోలీసులకు దొరికిపోయారు. సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సిక్కు విలేజ్ లో ఇంపీరియల్ గార్డెన్ లో ఒక ఫంక్షన్ ఏర్పాటు చేశారు. వచ్చిన అతిథులందరికీ మద్యంతో విందు ఇవ్వడానికి అవసరమైన మందును తెలంగాణ మద్యం కాకుండా ఎన్ డి పి ఎల్ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ తక్కువ ధరలకు వస్తుందని కొనుగోలు చేసి ఫంక్షన్ను నిర్వహిస్తుండగా సోమవారం రాత్రి సికింద్రాబాద్ ఎక్సైజ్ సీఐ జగన్మోహన్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి 261 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు.

మద్యాన్ని తీసుకువచ్చిన ఆటో ట్రాలీ తో పాటు పాడేరు శ్రీధర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిర్వాహకుడికి సంబంధించిన వ్యక్తి శ్యామ్ జోసెఫ్ అనే అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. పట్టుకున్న మద్యం బాటిల్లో 44 ఏర్పోర్ట్ నుంచి తెచ్చిన డ్యూటీ ఫ్రీ మద్యం 23 మద్యం బాటిళ్లు గోవా నుంచి తెచ్చినటువంటివి 191 మద్యం బాలి బాటిల్స్ డిఫెన్స్ కు సంబంధించిన స్వాధీనం చేసుకున్నారు మొత్తం మద్యం బాటిల్లో రెండే రెండు తెలంగాణకు చెందినటువంటి మద్యం బాటిల్ ఉండడం కోసమేరుపు. పట్టుకున్న మద్యం విలువ రూపాయలు 8.15 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్

## హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 20:(ప్రజాబలం ప్రతినిధి)**పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టీ- పోల్ లో నమోదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ అధికారులు, సిబ్బంది, రిజర్వ్ సిబ్బందిని సిద్ధం చేసుకున్నామని వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లో గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, ఎన్నికల విభాగం అధికారులు ప్రవీణ్, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్‌కు యూఏఈ తోడ్పాటు

## యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో సీఎం చంద్రబాబు భేటీ

## మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుపైనా చర్చ

దావోస్ (స్విట్జర్లాండ్), వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి రోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక-పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ? యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో కలిసి యూఏఈ దుబాయ్ ఫుడ్ క్లస్టర్ పని చేసేందుకు అల్ మార్రీ అంగీకారం తెలిపారు. అలాగే యూఈఏకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామన్నారు. మరోవైపు ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి ముఖ్యమంత్రి వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు..., డీపీ వరల్డ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి..., ఏడీఎన్ఓసీ సంస్థ ద్వారా ఫ్లోటింగ్ స్టోరేజ్, రీగ్యాసిఫికేషన్ యూనిట్ ఏర్పాటు... విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణంపైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ భవిష్యత్‌లో యూఏఈ ప్రభుత్వంతో పాటు ప్రముఖ సంస్థల భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు.

# అతికా మీర్ మరియు ఒక కాశ్మీరీ అమ్మాయి కలలోని నిశ్శబ్ద వేగం

ప్రజల ఊహల్లోకి గర్జించే కథలు ఉన్నాయి మరియు వాటి సత్యాన్ని విస్మరించడం అసాధ్యం అయ్యే వరకు నిశ్శబ్దంగా హమ్ చేసే కథలు ఉన్నాయి.

ఫ్1 సర్క్యూట్?లో అతికా మీర్ ప్రయాణం రెండవ వర్గానికి చెందినది: స్థిరమైన, క్రమశిక్షణ కలిగిన మరియు నాటకీయత లేకుండా, గతాన్ని చూస్తే దాదాపు అనివార్యంగా అనిపించే ఆరోహణ రకం, అది ఏదైనా అయినప్పటికీ కాశ్మీర్ నుండి వచ్చిన ఒక అమ్మాయి తీవ్రమైన పోటీతత్వ, పురుషాధిక్య మోటార్?స్పోర్ట్ ప్రపంచంలోకి ప్రవేశించడం కేవలం వ్యక్తిగత ఎంపిక కాదు, అది సాధ్యమయ్యే వాటిని తిరిగి ఊహించుకునే చర్య. అతికా రేసింగ్ వారసత్వాన్ని వారసత్వంగా పొందలేదు లేదా హై-ఎండ్ ఇంజిన్?ల చుట్టూ పెరగలేదు. అనేక గొప్ప కథల మాదిరిగానే, ఆమె ఉత్సుకత మరియు కొంచెం తిరుగుబాటుతో ప్రారంభించింది: వేగం యొక్క శబ్దానికి ఆకర్షితుడైన పిల్లవాడు, ఆమెలాంటి వ్యక్తి కోసం ఆమె కల ఎంత అసాధారణంగా ఉందో పట్టించుకోలేదు.

ఆమె తొలి శిక్షణ ఆకర్షణీయమైన అకాడమీలలో కాదు, సుదీర్ఘ ప్రాక్టీస్ గంటలు, అనూహ్య ప్రయాణం మరియు ట్రాక్?లో తనకు స్థానం అర్హుడని నిరూపించుకోవాలనే నిరంతర ఒత్తిడిలో రూపుదిద్దుకుంది. మోటార్?స్పోర్ట్, అన్నింటికంటే, ఆమె వెలుగులోకి రాకముందే అతికా పెంపొందించుకున్న ఖచ్చితత్వం, స్థితిస్థాపకత మరియు నిర్భయత అనే లక్షణాలను కోరుతుంది. ఆమె ఎదుగుదలను గొప్పగా చేసేది ఆమె ప్రతిభ మాత్రమే కాదు, ఆమె కలిగి ఉన్న సందర్భం కూడా. ఆమె తరచుగా రాజకీయ ముఖ్యాంశాలకు తగ్గించబడిన ప్రాంతం నుండి వచ్చింది, వినడానికి బదులుగా తరచుగా మాట్లాడబడే సమాజం నుండి మరియు చాలా చిన్న వయస్సులోనే దాని పరిమితులను గుర్తుచేసే లింగం నుండి వచ్చింది. రేస్?ట్రాక్?లో, ఆమె వీటన్నింటినీ అధిగమిస్తుంది. హెల్మెట్ వెనుక, లేబుల్?లు తొలగిపోతాయి, రిఫ్లెక్స్, టైమింగ్ మరియు క్రమశిక్షణ మాత్రమే మిగిలి ఉన్నాయి.

ఆమె పోటీ చేసే విధానంలో నిశ్శబ్ద శక్తి ఉంది. ఆగ్రహం లేదు, గొప్ప ప్రకటనలు లేవు, కేవలం నైపుణ్యం మాత్రమే ఉంది, అదనంగా, అది పెరుగుతున్నట్లు వినిపిస్తోంది. అంతర్జాతీయ కార్టింగ్ సర్క్యూట్లలో ఆమె ఉనికి కేవలం క్రీడా విజయం మాత్రమే కాదు, ఇది జాతీయ ఊహలో మార్పు. చిన్న పట్టణాల్లోని యువతులు, ముఖ్యంగా ముస్లిం అమ్మాయిలు ఆశయం మరొకరికి ఉద్దేశించిన విలాసం కాదని చెబుతుంది.

అయినప్పటికీ అతికాను చిహ్నంగా తగ్గించడం అన్యాయం. ఆమె మొదట ఒక అథ్లెట్, ఆమె వంతులను అధ్యయనం చేసే, ఆమె ల్యాప్?లను విశ్లేషించే మరియు ప్రతి నష్టాన్ని ఓటమిగా కాకుండా డేటాగా పరిగణించే వ్యక్తి. ఆమె స్థిరత్వం బహుశా ఆమె గొప్ప ప్రయోజనం ఆమె మినహాయింపుగా ఉండకూడదని కోరుకుంటుంది, కానీ మోటార్?స్పోర్ట్?లో అమ్మాయిలు తక్కువ ప్రతిభావంతులు కాబట్టి కాదు, కానీ వారు ఇకపై అరుదుగా ఉండటం వల్ల వారు గుర్తించలేని భవిష్యత్తులో భాగం.

ఆమెను జరుపుకోవడంలో, మనకు ఒక సాధారణ నిజం గుర్తుకు వస్తుంది: కొన్నిసార్లు నినాదాలతో లేదా విప్లవాలతో పురోగతి రాదు. కొన్నిసార్లు అది కాశ్మీరీ అమ్మాయి హెల్మెట్ పట్టీని బిగించి, తన శ్వాసను స్థిరంగా ఉంచుకుని, తాను పోటీకి సిద్ధంగా ఉన్నానని నిశ్శబ్దంగా, నమ్మకంగా నిర్ణయించుకునే రూపంలో వస్తుంది.

-ఇన్సా వార్సీ


ఫ్రాంకోఫోన్ మరియు జర్నలిజం అధ్యయనాలు, జామియా మిలియా ఇస్లామియా.

# వేములవాడ మున్సిపల్ లో గెలుపు గుర్రాల వేటలో ప్రధాన పార్టీలు.

## వేములవాడ మున్సిపాలిటీపై జెండా ఎగిరేది ఏ పార్టీదో.

## అధికార పార్టీలో అధిక సంఖ్యలో ఆశావాహులు.

## మారిన రిజర్వేషన్ల వల్ల అయోమయంలో అభ్యర్థులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో మున్సిపల్ లకు, కార్పొరేషన్లకు జరగనున్న ఎన్నికలలో మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ వార్డు మెంబర్ల రిజర్వేషన్లు ఖరారు కావడంతో వేములవాడ పట్టణంలోని మున్సిపల్ లో ఎన్నికల కోలాహలం మొదలైంది. వేములవాడ మున్సిపల్ పై జెండా ఎగరవేయడానికి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆరచవతీతీచస్, బిజెపి పార్టీలు బలమైన అభ్యర్థుల కోసం వేటను మొదలుపెట్టినాయి. కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ పార్టీల నుండి మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి ఆశావాహులు భారీ సంఖ్యలో ఉండటం వల్ల అభ్యర్థుల ఎంపిక ఇరు పార్టీల నాయకులకు కత్తి మీద సాముగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు. అన్ని పార్టీల అధినాయకత్వం గెలుపు గుర్రాల వేటలో నిమగ్నమైనాయి. అభ్యర్థుల ఎంపికలో పార్టీ న్యాయకత్వం ఆర్థిక బలం, అంగ బలం, కులాల బలం, విద్యా, మొదలగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ, కూడికలు, తీసివేతలు చేపట్టినట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం ప్రకారం తెలుస్తుంది. ప్రధాన పార్టీల నాయకులు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. కొన్ని వార్డులలో పోటీ చేసే ఆశావాహులు ఎక్కువ మంది ఉండడంతో ఎవరికి బీఫామ్ వస్తుందో, ఎవరికి రాదో తెలియని అయోమయ స్థితిలో అభ్యర్థులు ఉన్నారు. ప్రధాన పార్టీల నాయకత్వం ఎవరికీ టిక్కెట్ ఇస్తే గెలుస్తారో, టికెట్ ఇవ్వకుంటే పరిస్థితి ఏంటి అనే సందిగ్ధలో అధినాయకత్వం ఉన్నట్లు సమాచారం. సోషల్ మీడియాలో పోటీ చేసే అభ్యర్థులు తమకే బీఫామ్ వస్తుందని మేమే పోటీలో ఉంటున్నామని ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. కొంతమంది ఆశావాహులు టికెట్ పార్టీ పరంగా ఇవ్వకుంటే వేరే పార్టీలో చేరడమా లేదా ఇండిపెండెంట్గా నైనా పోటీ చేయడమా అనే మీమాంసలో ఉన్నారు. మరి కొంతమంది ఆశావాహులు వార్డులో అనుకూలమైన రిజర్వేషన్ రానందున, అనుకూలమైన మరొక వార్డులో పోటీ చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నట్లు అభ్యర్థులు తెలుపుతున్నారు.

అధికార కాంగ్రెస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కృత నిశ్చయంతో ఎదుటి పార్టీల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ఏ రాజకీయ పార్టీ నాయకుల అంచనాల కందకుండా పావులు కదుపుతున్నారు.

ఇకపోతే బిఆరచవతీతీచస్ పార్టీ గతంలో వేములవాడ మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగురవేయగా, ఈసారి కూడా వేములవాడ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సూచనల మేరకు పావులు కదుపుతున్నారు.

మరొకవైపు బిజెపి పార్టీ కూడా వేములవాడ మున్సిపాలిటీ పై కాషాయ జండా ఎగరవేయాలని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యూహరచన చేస్తూ ముందుకు వెళుతుంది.

వేములవాడ మున్సిపల్ పై ప్రధాన పార్టీలు తమ ఆధిపత్యం కొనసాగించి వేములవాడ మున్సిపాలిటీ పై జెండా ఎగరవేయాలని పతక రచనలు చేస్తున్నారు.

సందట్లో సడే మియా అన్నట్టుగా వేములవాడ మున్సిపల్ లో పోటీ చేసే అభ్యర్థులు పార్టీ టికెట్ వస్తుందో, రాదు అనే అనుమానంతో అప్పుడే ఊసర వెల్లుల లాగా పదవుల కోసం పార్టీలు మారడం ప్రారంభించారు. ప్రస్తుతం వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు తడిసి మోపాడు అవ్వడం మాత్రం నిజమని ఓటర్లు బహటంగా చర్చించుకుంటున్నారు.

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీ జనరల్ కావడంతో ఎలాగైనా ఆ పీఠాన్ని దక్కించుకోవాలని బీసీలు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

ఏది ఏమైనా వేములవాడ మున్సిపాలిటీ పై ప్రధాన మూడు పార్టీలలో ఏ పార్టీ జెండా ఎగురుతుందా అనేది మరికొన్ని రోజులలో తేలనున్నది. అప్పటివరకు వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల ఉత్కంఠ కొనసాగే అవకాశం ఉంది.

# గోశాలల నిర్మాణానికి ప్రభుత్వ చర్యలు

## రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి - 20 ( ప్రజాబలం ప్రతినిధి)**అధునాతన గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి తెలిపారు. అధునాతన పద్ధతుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, యాదాద్రి భువనగిరి



లక్ష్మీనరసింహ స్వామి, ఆలయాలకు అనుబంధంగా గోశాలల నిర్మాణం తదితర అంశాలపై రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన పద్ధతుల్లో గోశాలల నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. జిల్లాల్లో గోశాలల నిర్మాణానికి 50 ఎకరాల భూమిని కలెక్టర్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

గుర్తించాలని సూచించారు. దానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, వివరాలు పంపించాలని ఆదేశించారు.

స్థలం గుర్తించాం

జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో స్థలం గుర్తించామని, దానిని తాను పరిశీలించానని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రభుత్వ వసతి గృహంలో ఉండే విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని "న్యూ ల్యాండ్ "ఫౌండేషన్ కంపెనీ సెక్రటరీ మేడం శారద ఆకాంక్షించారు "న్యూ ల్యాండ్ "ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి లోని ప్రభుత్వ బాలుర వసతిగృహం ఆనంద నిలయం విద్యార్థులకు బ్లాంకెట్లను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా రవిప్రతాప్ సింగ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు అఖిలేష్ రెడ్డి,సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి శంకర్,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రఘునాథ్,నవీన్,డిప్యూటీ జనరల్ మేనేజర్ సూర్య భగవాన్,సిఎసచవతీతీచర్ డిప్యూటీ మేనేజర్ యాదగిరి,మరియు తదితర బృందం పాల్గొనడం జరిగింది.

# మహిళా స్వయం సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ







**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 20 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్- జోగిపేట శ్రీరామ్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, అందోల్ జోగిపేట పట్టణ పరిధిలోని, మహిళా స్వయం సహాయ సంఘాలకు, వడ్డీ లేని రుణాలను ,మంత్రి దామోదర్ దామోదర్ రాజనర్సింహ, పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జోగిపేట -ఆందోల్ ప్రాంతానికి చెందిన,327, మహిళా సంఘాలు, సుమారు 3,400 మంది సభ్యులు, పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళా సంఘాల బలోపేతమే, ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు, మహిళా సంఘాలకు సొంత భవనాలు, సమావేశాల కోసం అవసరమైన మౌలిక వసతులు, కల్పించేందుకు, జోగిపేట- ఆందోల్ ప్రాంతాల్లో, మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి రూపాయలు 4, కోట్లు మంజూరు చేరినట్లు ప్రకటించారు, మహిళలకు ఉపాధి అవకాశాలు, కల్పించడంలో, మహిళా సంఘాల పాత్ర కీలకమని మంత్రిశ్రీ పేర్కొన్నారు, మహిళా సంఘాలకు దారి చూపించిన మహానేత, డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి, మహిళా స్వయం సహాయక సంఘాల ఉద్యమానికి బీజం వేశారని, ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు, ఆయన హయాంలో మండల సమైక్యాలకు రూ, 50, లక్షల నిధులు పావని వడ్డీ రుణాల పతాకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు, రుణాలు సమయానికి చెల్లించే సంస్కృతిని ఆయనే తీసుకొచ్చారని అన్నారు, అనంతరం 2013లో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, వడ్డీ లేని రుణాల పతాకాన్ని కొనసాగించగా, 2023 లో ప్రస్తుత ప్రభుత్వ అధికారులకు వచ్చాక, తర్వాత మళ్లీ వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రారంభించింది అని మంత్రి వివరించారు, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా, మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని, దాదాపు రూ, 40 వేల కోట్ల రుణాలకు సంబంధించి, రూ 74,26 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు,

ఆందోల్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటయితే, స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు, పార్టీలకు అతీతంగా పేదలకు ఇళ్ల స్థలాలు, అందించాలని ఉద్దేశంతో, ఆందోళనలో ఐదు ఎకరాల భూమిని, ప్లాట్లుగా విభజించి, పంపిణీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు, అలాగే మహిళలకు నాణ్యతతో కూడిన చీరల పంపిణీ, సన్న బియ్యం సరఫరా, ఆర్టీసీ బస్సుల సౌకర్యాల మెరుగుదల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదరపు కలెక్టర్, స్థానిక సంస్థలు పాండు, పిడి మెప్మా ఎస్.బి రామాచారి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, అగ్రికల్చర్ (ఏ డి ఏ ) రమాదేవి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఎండి ఫారుక్, (డిఏలచవతీతీచఫ్) ప్రెసిడెంట్ ఆసియా సుల్తానా, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఎసచవతీతీచస్సి గ్రూప్ మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.....

# రంజాన్ కు అన్ని వసతులు కల్పించాలి

## నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండవద్దు

## వివిధ శాఖల అధికారులతో సమీక్ష

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్







**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి - 20 (ప్రజాబలం ప్రతినిధి)**రానున్న రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్ లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్?? సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామపంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ కోసం ముందస్తుగా సమావేశం నిర్వహించిన అధికారులకు మైనార్టీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. కబ్రస్తాన్లలో భారీ వృక్షాలను తొలగించాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు.సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ఆలయ ఉద్యోగ సంఘం నాయకులు పీచర రంగారావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఉద్యోగులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ, అనంతరం డిప్యూటేషన్ పై తాడ్బండ్ ఆంజనేయస్వామి దేవస్థానానికి బదిలీ అయిన వేములవాడ పట్టణానికి చెందిన పీచర రంగారావు అనారోగ్య కారణం వల్ల మంగళవారం రోజు సాయంత్రం హైదరాబాదులో మృతి చెందడం జరిగింది.

పీచర రంగారావు అకాల మృతి పట్ల రాజన్న ఆలయ ఉద్యోగుల కు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల తరఫున మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పీచర రంగారావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని రాజన్న ఆలయ ఉద్యోగులు ప్రార్థించారు.



# కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరికలు..

## మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**బిఆరచవతీతీచస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్న రాజేందర్ రెడ్డి,పార్టీ కండువా కప్పిన మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంగారెడ్డి రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది,కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బగా,ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు,పోతిరెడ్డిపల్లి ఉప సర్పంచ్?, సిట్టింగ్ మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి బిఆరచవతీతీచస్ పార్టీలో చేరారు,స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో పొన్న రాజేందర్ రెడ్డి బిఆరచవతీతీచస్ పార్టీలో అధికారికంగా చేరారు,ఈ సందర్భంగా హరీష్ రావు కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు,పార్టీలో చేరిన వారు పొన్న రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి,మాణిక్ రెడ్డి, దస్తగిరి, ఇంతియాజ్, మధు,నర్సింలు,జవాన్ గిరి,వారితో పాటు వంద మంది యువకులు ఉన్నారు,అధికార పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి బిఆరచవతీతీచస్?లో చేరికలు జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది కాంగ్రెస్ పార్టీలో పాత నేతలకు తగిన గుర్తింపు లేకపోవడం, గౌరవం లేకపోవడం, స్థానిక నాయకులు స్వార్థ రాజకీయాల కోసం పార్టీని వాడుకుంటున్నారనే అసంతృప్తి కారణంగానే తాము పార్టీ మారుతున్నామని పలువురు నేతలు పేర్కొన్నారు,ఈ చేరికలతో సంగారెడ్డి రాజకీయాల్లో బిఆరచవతీతీచస్ మరింత బలపడగా,సంగారెడ్డి గడ్డపై ఎగరేది గులాబీ జెండానే అన్న నినాదం మరోసారి ప్రతిధ్వనించింది,కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి,టీఎన్జీవో మాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, హక్కీమ్, ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, చింత సాయినాథ్, మధుసూదన్ రెడ్డి, విఠల్, మనోహర్ గౌడ్, హరి వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పలుకుల సంఘ భవనాలకు వేములవాడ పట్టణంలో నిధులు మంజూరు.

## యాదవ సంఘం, పెద్దమ్మల సంఘం కు మంజూరు పత్రాలను కుల సంఘ సభ్యులకు అందజేస్తున్న ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని భగవంత రావు నగర్ లో యాదవ సంఘం భవనానికి మరియు లక్ష్మీపురం పెద్దమ్మల సంఘ భవనానికి మంజూరు పత్రాలను కుల సంఘ సభ్యులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అండగా ఉంటున్నామని, గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని, కాంగ్రెస్ రెండు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని ప్రజల గమనించాలని కోరారు.

వేములవాడ పట్టణంలో ఎక్కడికి వెళ్లిన ప్రజలు తమ సమస్యలు అలాగే ఉన్నాయని అంటున్నారని, అసలు పది సంవత్సరాలలో బిఆరచవతీతీచస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.

గత పాలకులు వేములవాడ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ఏటా రాజన్న ఆలయానికి 100 కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధికి ఇస్తానని మోసం చేశారని, తెలంగాణ రాష్ట్రం రాకముందే రాజన్న ఆలయం ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉంది అని ఒక్క కొత్త ఇటుక కూడా పెట్టలేదని విమర్శించారు.

రాజన్న ఆలయం మరో వేయి సంవత్సరాలు ఉండేలా అధునాతన పద్ధతిలో రాజన్న ఆలయ విస్తరణ జరుగుతుందని, సోమవారం నాటికి రాజన్న ఆలయంలో రాఫ్టింగ్ పనులు పూర్తి చేశారని తెలిపారు.




గత ఎన్నికల సమయంలో మీ సపోర్టు కోసం మీ మధ్యకు రావడం జరిగిందని, ఆ సమయంలో మీరు ఇచ్చిన స్ఫూర్తి మరువలేనిదని, ఆ సమయంలో మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడు మీకు అండగా ఉంటున్నానని పేర్కొన్నారు.

వేములవాడ పట్టణంలోని మూల వాగు పై మూడవ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావస్తుందని, కొందరు కావాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు. వేములవాడ పట్టణాన్ని, రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, చరిత్రలో ఎన్నడు లేని విధంగా వేములవాడలో 42 కుల సంఘాలకు నిధులు మంజూరు చేశామని, చౌడాలమ్మ దేవాలయానికి సలాం కేటాయించామని, పెద్దమ్మల కాలనీలో కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేశామని, పెద్దమ్మల సంఘానికి 16 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకున్నామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదని తెలిపారు.

పెద్దమ్మల కుల కాలనీలో 19 మంది ఇండ్లు లేని వారు ఉన్నారని, వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, పెద్దమ్మల కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేస్తామని, ప్రభుత్వ స్థలాన్ని రక్షించే బాధ్యత మాదే అన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఎమ్మెల్యేగా నేను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని నాకు చేయి తిరిగే వారిని మున్సిపల్ ఎన్నికలలో గెలిపించాలని, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పాటుపడాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం లోనే ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ స్తంభాద్రి ఆసుపత్రి డాక్టర్స్



**ఖమ్మం ప్రతినిధి జనవరి 20 (ప్రజాబలం)** ఖమ్మం ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ఇక నుండి హైదరాబాద్ నగరానికి వెళ్ళవసిన అవసరం లేదని స్తంబాద్రి ఆసుపత్రి డాక్టర్స్ అనిల్ సురేష్ రాఘవేంద్ర హర్ష తేజ సుమంత్ అన్నారు మంగళవారం ఖమ్మం నగరం నెహ్రూ నగర్ స్తంబాద్రి హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే మొట్ట మొదటి ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ విజయ వంతంగా నిర్వహించామని తెలిపారు ఖమ్మం స్తంభాద్రి హాస్పిటల్లో ప్రముఖ సీనియర్ రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోనే మొట్టమొదటి అత్యాధునిక ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడిని పట్వారి గూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన పి కోటేశ్వరికి సర్జరీ విజయ వంతంగా నిర్వహించారు.ప్రస్తుతం రోగి ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందని త్వరలో డిశ్చార్జ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు ఈ ఇంపోర్టెడ్ రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ రక్తస్రావం తక్కువనొప్పి త్వరితగతిన కోలుకోవటం వంటి అనేక లాభాలు చేకూరినట్లు డాక్టర్ అనిల్ కుమార్ మేదరమెట్ల తెలిపారు లాభాపేక్ష లేకుండా ఆధునిక వైద్య సాంకేతికతను గ్రామీణ పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకు రావాలని లక్ష్యంతో ఈసర్జరీని స్తంభాద్రి హాస్పిటల్లో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు డాక్టర్ గట్టినేని సురేష్ న్యూరో సర్జన్ డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర యూరాలజిస్ట్ డాక్టర్ పేర్ల హర్షతేజ కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ సుమంత్ జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు ఈసందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారి రోబోటేక్ ఇంపోర్టెడ్ నీ రిప్లేస్మెంట్ సర్జరీ చేసినందుకు ఆనందం వెలిబుచ్చారు ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై ఇటువంటి అత్యాధునిక ఇంపార్టెంట్ రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్స కోసం మహా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యున్నత వైద్య సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయని తెలిపారు మహా నగరాలకు దీటుగా ఈ సర్జరీ నీ ఇక్కడ నిర్వహించినందుకు డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ తో పాటు స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందాన్ని పలువురు అభినందించారు

## యువత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలి,బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు డి అశోక్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 20(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం,యువనాయకుడు జంషాడపూర్ ఉప సర్పంచ్ ప్రభు యాదవ్ డైరీ ఫార్మ్ రంగంలో రానిస్తూ స్వచ్ఛమైన పాల ఉత్పత్తులు అందించి దినదినా భివృద్ధి చెందుతూ డైరీ వ్యాపార రంగంలో రానిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్న ప్రభు యాదవ్ కు అభినందనలు తెలిపిన పట్లూరు మాజి సర్పంచ్ బి ఆర్ ఎస్,మండల ఉపాధ్యక్షులు దేవరదేశి ఇందిర అశోక్,పట్లూరు గ్రామానికి మరియు పట్లూరు గ్రామ చుట్టూ వున్నా పరిసర గ్రామాలకు స్వచ్ఛమైన పాలు, పెరుగు, నెయి, కోవా పలు రకాల పాల ఉతుపత్తులను తయారు చేసి పట్టణ ప్రాంతాలకు సరఫరా చేసి అంచలశీచలుగా ఎదుగు తుమంచి పేరు సంపాదించుకున్నారు. తన స్వంత మండల ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పతులను అందించాలని పలువురు బి ఆర్ ఎస్,నాయకులు సూచించడం తో అన్నివిధాలా వ్యాపారాలకు అనువైన కేంద్రం పట్లూరు గ్రామాన్ని ఎంచుకొని పలువురు మర్పల్లి మండలానికి చెందిన సర్పంచ్ ల చేత బి ఆర్ ఎస్,నాయకులచే విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రభు యాదవ్ కోరారు. అటు రాజకీయ రంగంలో, ఇటు వ్యాపార రంగంలో రానిస్తూన్న ప్రభు యాదవ్ కి పలువురు ప్రశంసించి అభినందించారు.

# పుప్పాలగూడ అనంతపద్మనాభ స్వామి భక్తులు, స్థానికుల నుండి తీవ్ర నిరసన







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 20 జనవరి 2026**విశ్వ విఖ్యాతముగా ప్రసిద్ధి గాంచిన తెలంగాణలోని పుప్పాలగూడ గ్రామంలోని అనంతపద్మనాభ స్వామి ఆలయం, ఖాజాగుడ హెరిటేజ్ రాక్ ఫార్మేషన్ దగ్గర 800 వందల సంవత్సరాల పురాతనమైన స్వయంభూ గుహాలయముగా విరాజుల్లుతున్నది. హైదరాబాద్‌లోని ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక స్థలముగా, చుట్టూ ఉన్న రాళ్లలో విష్ణువు అవతారాలైన కూర్మావతారం, నరసింహావతారం, వరాహావతారం, గజేంద్రమోక్షం, శేషనాగు వంటి రూపాలను ఇక్కడ చూడవచ్చు. వైష్ణవ ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు నిర్వహిస్తున్న ఆలయములో శుక్రవారం నాడు నిజరూప దర్శనం, అభిషేకం ఉంటాయని, ఇక్కడ ప్రత్యేకించి హుండీ ఆదాయం లేకుండా స్థానిక భక్తుల సహాయ సహకారాలతో గుడి నిర్మాణంలో ఉన్న సమయములో ఎండోమెంట్ ఎక్సెక్యూటివ్ ఆఫీసర్ మాణిక్ ప్రభులతో పాటు ఆంజనేయులు, మోహన్ రెడ్డి తది తర అధికారులు జోక్యం చేసుకుంటున్న విషయం తెలుసుకొని స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున జమ కుడి అధికారుల అనవసర జోక్యంపై అగ్గిమీద గుగ్గిలముగా లాగా మారి తీవ్ర నిరసన తెలియ జేసినారు. అందుకు పరిష్కార మార్గముగా ఎండోమెంట్ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అధికారులతో సర్వే చేపట్టి, ఆలయానికి సంబంధించిన స్థలాన్ని కాపాడడానికి స్థానికులకు పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలియ జేసినారు. ఈ విషయమై పూర్తి వివరాలతో కూడిన సమాచారం పై అధికారులకు అందచేస్తామని ట్రస్టు పాలకవర్గం సత్యనారాయణ, రాజ్ కుమార్, వేణుగోపాల్, గుట్టమీది నరేందర్, కుమార్ గౌడ్, బాలరాజ్, శ్రీశైలం, చంద్రకాంత్ గౌడ్, విఘ్నేష్, రాజేష్ సింగ్ తెలియ జేసినారు.

# మానవత్వం చాటుకున్న ద్వారక గ్రామ ప్రజలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 20 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని ద్వారక గోదావరి తీరాన ఉన్న దత్తాత్రేయ ఆలయ అర్చకులు మధ్యప్రదేశ్ కు చెందిన హనుమాన్ మిశ్రా,రామ్ లీలా మిశ్రా దంపతుల కుమారునికి మధ్యప్రదేశ్ లో ప్రమాదానికి గురి కావడం జరిగింది వీరిది అత్యంత నిరు పెద కుటుంబం కావడం గ్రామస్థులు 25,000 వేల రూపాయల విరాళాలు సేకరించి వారికి ఇవ్వడం జరిగింది ఇట్టి నగదును కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి గ్రామస్థులతో కలిసి ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురిమాడుగుల సత్యనారాయణ,ఎ ఎమ్ సిమాజీ వైస్ చైర్మన్ పడిగెల శంకర్ రావు,ఉపసర్పంచ్ వెంకటేష్,తోట శంకర్,రాస అశోక్,ప్రవీణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరికొండ నవీన్, రాయల్ వినాయక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో శాతరాజు పల్లి గ్రామానికి చెందిన యువకుడు మృతి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున అర్ధరాత్రి వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాతరాజు పల్లి గ్రామానికి చెందిన యువకుడు అక్కెనపల్లి సుజిత్ హైదరాబాద్ సమీపంలోని కొంపల్లి వద్ద తన ద్విచక్ర వాహన అదుపుతప్పి క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సుజిత్ మృతితో శాతరాజు పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సుజిత్ ప్రస్తుత హైదరాబాద్ లో బీటెక్ చదువుతున్నాడు.

# కీ,,శే,,కొక్కిరాల రఘుపతి రావు గారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఆడపడుచు అండా-దండా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 20 :** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పుణ్య దంపతుల గార్ల ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలోని తాళ్ళపేట రాజుగూడ నాగ సముద్రం, మాకులపేట,లింగాపూర్,గుడిరేవు, అల్లీపూర్ గ్రామాల్లో ఆడపడుచులందరికీ పి ఎమ్ ఆర్ బతుకమ్మ చీరాలను పంపిణీ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే కుటుంబ సభ్యురాలు కొక్కిరాల రోజామ్మ ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మండల అధ్యక్షులు,గ్రామాల స్పరంచుల,ఉప సర్పంచ్లు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకురాలు,తాజా మాజీ ఎంపీటీసీలు యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.అల్లిపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఈరోజు జరిగిన కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు-సురేఖమ్మ అధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ చైర్మన్ కొట్నక తిరుపతి కొత్తపల్లి చంద్రకళ - నర్సయ్య అల్లిపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు ప్రజాప్రతి నిధులు,మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# కీ,,శే,,కొక్కిరాల రఘుపతి రావు గారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఆడపడుచు అండా-దండా మన సాగరన్న



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 20:** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గంలక్షెట్టిపేట మండలంలోని కొత్తూర్, ఎల్లారం మరియు దండేపల్లి మండలంలోని ముత్యంపేట, రెబ్బెనపల్లి,కొర్విచెల్మ,చింతపల్లి గ్రామాల్లో ఆడపడుచులందరికీ పి ఎస్ ఆర్ బతుకమ్మ చీరాలను పంపిణీ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురిని కరిచిన పిచ్చికుక్క

## గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి స్పందన లేని మున్సిపల్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 20 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని ఏడో వార్డు సీఎసచవతీతీచ చర్చి రోడ్డులో మంగళవారం ఉదయం ఓ పిచ్చి కుక్క ఇద్దరు పిల్లలను కరిచింది. అడ్డుకోబోయిన యువకుడిని కరిచింది.దీంతో బాధితులు గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసున్నారు.బాధితులు కుక్కలను,కోతులను నీవరించాలని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడానికి ఆఫీసులో ఒక్కరైనా అధికారులు లేకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మర్పల్లి మండల క్రికెట్ టీం వరుసగా విజయాలు వారిస్తున్న అరవింద్, గోవర్ధన్ టీం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 20 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పట్లూర్ అనుబంధ గ్రామం కట్టేపాడు తండా అరవింద్ గోవర్ధన్ టీం వరుసగా విజయాలు వరిస్తున్నట్టు తెలిపారు యువత క్రీడలపై ఆసక్తి చూపాలి క్రీడల వల్ల మంచి ఆరోగ్యం ఆత్మ ధైర్యం పట్టుదల క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు నర్సాపూర్ తండాలో పంచలింగల్ బుదేరాలో వరుసగా ఫోర్లు సిక్సు కొట్టి ప్రేక్షకుల్ని అలరిస్తూ మైమరిసిపోయే విధంగా ఆటలో రాణిస్తున్న అరవింద్ గోవర్ధన్ టీం ని చూసి యువత ఇలా ఉండాలి అని ప్రజలు చెప్పట్లతో మురిపించే మాటలతో యువకుల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు

## ఈ నెల 23న ఇన్నోవేషన్ పంచాయత్

### తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సి.ఈ.ఓ. మెరాజ్ ఫహీం




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 20 :** రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఈ నెల 23న కరీంనగర్ లో ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సి.ఈ.ఓ.మెరాజ్ ఫహీం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ఉద్దేశించి ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు కరీంనగర్ పట్టణంలోని ఐ.టి.టవర్ లో నిర్వహించడం జరుగుతుందని, పెద్దపల్లి,సిరిసిల్ల,జగిత్యాల, మంచిర్యాల,భూపాలపల్లి, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల నుండి ఆవిష్కర్తలను,వ్యవస్థాపకులను ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఆవిష్కర్తలకు,వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి ఈ వేదిక రూపొందించడం జరిగిందని,తమ ఆలోచన,ఆవిష్కరణ/పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా,రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత,మార్గదర్శకత్వం, సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు,ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా,తక్షణ, స్పష్టమైన సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. నిపుణులతో నేరుగా చర్చించి, వ్యాపారం/సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం,ఆలోచన ధ్రువీకరణ,నమూనా అభివృద్ధి, వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్లను సులభతరం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.ఆవిష్కర్తలు,ఔత్సాహిక వ్యవస్థాపకులు కార్యక్రమంలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 20 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు.మంగళవారం హైదరాబాద్నుం డి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి,బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు,జోనల్ అధికారులు,ఫ్లయింగ్,స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు,కౌంటింగ్ కేంద్రం,స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు,చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు,క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్,నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు,ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని,అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

### బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి జనవరి 20 (ప్రజాబలం)** బీఆరఎస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి జాలిముడి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల బీఆరఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె గ్రామ సర్పంచ్ గా ప్రజలతో ఆత్మీయంగా మమేకం అవటం తో పాటు గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆమె కుమారుడు, బీఆరఎస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోని పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

## షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### యూకే ఎన్జీవో, కృష్ణరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 20 (ప్రజాబలం)** ఖమ్మం షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయడం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా, మధిర పట్టణం దెందుకూరు లో యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకు తెలియదని పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని, ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం





ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు ప్రసీద చిన్ననాటి నుంచి సేవాభావంతో తన నాన్నగారి పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని కృష్ణరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు, ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. మధిర నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉందని, వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్ద చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు, సమయం పడుతుందని, కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సూర్య విక్రమాదిత్య, కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద, స్పెషాలిటీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం కప్ - 2025







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 20:** తెలంగాణ ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు చీఫ్ మినిస్టర్ కప్ 2025 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఉన్న రెవెన్యూ మండల స్థాయి, అసెంబ్లీ స్థాయి ఒ జిల్లాస్థాయిలో పాటల పోటీలో నిర్వహించడం జరుగుతుంది.

చీఫ్ మినిస్టర్ కప్ కాంపిటీషన్ ఆధ్వర్యంలో ఈరోజు చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీ 2025 (బ్యాంక్ ఆఫ్ బరోడా తూముకుంట నుండి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్) వరకు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 150 మంది క్రీడాకారులు, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సిబ్బంది, కే లో ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే రెవెన్యూ మండల స్థాయి 28 నుండి 31 జనవరి వరకు వీజూం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

అసెంబ్లీ కాన్సెన్సీ స్థాయి 3 నుండి 5 ఫిబ్రవరి వరకు అపాయింటెడ్ స్పెషల్ ఆఫీసర్స్ (constituency MEOs) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

జిల్లాస్థాయి 9 నుండి 12 ఫిబ్రవరి వరకు డివైస్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

ఆసక్తి గల యువతి, యువకులు http://satg.telangana.gov.in/cmcup/signup. ఆన్లైన్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు.

ఇతర వివరములకు: 7660919518.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన మరియు క్రీడల అధికారివై దామోదర్ రెడ్డి తెలిపారు.

# మహిళా సంఘాల ద్వారా గ్రామీణ,పట్టణ స్థాయిలో ఆర్థిక అభివృద్ధి...

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా.
### మహిళా సంఘాలకు రూ.74.26 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ.
### 6,584 మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ.

భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి దామోదర రాజనర్సింహా పేర్కొన్నారు,ఆందోల్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాట్లు అయితే స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**అందోల్--జోగిపేట/మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు,మంగళవారం జోగిపేట పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్?లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల చెక్కులు, అలాగే ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,మహిళా సంఘాల ద్వారా గ్రామీణ,పట్టణ స్థాయిలో ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు,చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళు ప్రశంసించారు,అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాలకు మొత్తం రూ 74.26 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేసారు,ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల్లో ముందడుగు వేయాలని సూచించారు,అలాగే మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మొత్తం 6,584 మంది మహిళా సభ్యులకు ఇందిరమ్మ చీరలను మంత్రి పంపిణీ చేసారు,పేద మహిళలకు గౌరవం,భరోసా కల్పించడమే ఇందిరమ్మ పథకం లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు,ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తున్నాయని, అన్నారు,పార్టీలకతీతంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలనే ఉద్దేశంతో ఆందోల్ లో ఐదు ఎకరాల భూమిని ప్లాటుగా విభజించి పంపిణీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు,అలాగే మహిళలకు నాణ్యతతో కూడిన చీరల పంపిణీ, సన్న బియ్యం సరఫరా,ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య,అడిషనల్ కలెక్టర్ పాండు,మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రవీందర్,మెప్మా పీడీ రామాచారి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్,తహసిల్దార్ మధుకర్ రెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ -జోగిపేట మున్సిపల్ వార్డు రిజర్వేషన్ల అంచనాలు తారుమారు

### అందోల్- జోగిపేట కాంగ్రెస్ లో కలవరం
### అనుకున్నదొక్కటి అయ్యింది ఒక్కటి









**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 20 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** జిల్లా కలెక్టర్ రిజర్వేషన్లు ప్రకటించాక, వారి ముఖాల్లో చిరునవ్వు మాయమై భవిష్యత్తుపై బెంగపెట్టుకున్నట్లుగా ఉన్నారు, ఇదిలా ఉంటే ఇక పట్టణంలో మంచి వక్తగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, పరిష్కరిస్తారని పేరున్న మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,కి ముఖ్య అనుచరులుగా, ఆకులసత్యనారాయణ ( చిట్టిబాబు ), సురేందర్ గౌడ్, దాకూరి శివశంకర్,లకు అనుచరులుగా ముద్ర పడిన అవకాశం లేకుండా పోయింది, కానీ తీరా ఆ ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో, ఆ ఇద్దరి నాయకుల నోట్లో, పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయింది, ఇంకా వీరే కాకుండా, సీనియర్ నాయకులకు కూడా ఈ రిజర్వేషన్లు, చేదు అనుభవాన్ని మిగిల్చాయనె చెప్పవచ్చు, రాజకీయాలు ఎప్పుడూ ఒకే విధంగా ఉండవన్నది, ఈ రిజర్వేషన్లతో తేలిపోయింది, ఆందోల్- జోగిపేట, మున్సిపల్ లోని ఆయా వార్డుల స్థానాల రిజర్వేషన్లు తేలడంతో, కొంతమంది అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తు, ప్రశ్నార్థకంగా మారింది, ఎంతో ఆశగా ఈసారి పోటీ చేస్తే, వార్డులో తాను చేసిన అభివృద్ధి తనకు కలిసి వస్తుందని,గెలుపుకు కొంచెం ఉపయోగపడుతుందని ఎంతో ఆశతో ఉన్న నాయకులకు, ఈ రిజర్వేషన్లు ఒక పీడకలగా మారాయి, ఆ నాయకులు అనుకున్న అంచనాలన్ని తారుమారై, వారి రాజకీయ భవిష్యత్తు డోలయానంలో పడింది, వార్డులలో లీడర్ గా చలామణి అయిన వారు ఇప్పుడు, పోటీ చేసేందుకు స్థానం లేక, అయోమయానికి గురవుతున్న పరిస్థితి నెలకొంది,

# గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

### డాక్టర్ చందు డిప్యూటీ డీఎంహెచ్ఓ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 20** జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం లో భాగంగా ఈరోజు జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని,విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని,మంచి స్పర్శ మరియు చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని మంచి స్నేహితులను కలిగి ఉండాలని ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు.విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని అన్నారు.ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు.బాలికల భద్రత అంటే కేవలం పోలీస్,ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం సమాజం విద్యావ్యవస్థ సమానంగా బాధ్యత వహించాలని ఎవరైనా బాలికలను వేధించిన అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో గంద్రపల్లి గ్రామ సర్పంచ్ తోట కవిత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందన,ప్రిన్సిపాల్ ఇందిర, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, ఐసి పిఎస్ కోఆర్డినేటర్ రమేష్, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, పంచాయతీ సెక్రటరీ రాములు, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎనచవతీతీచం మణెమ్మ, ఆశా కార్యకర్త దీపిక,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి - 20 (ప్రజాబలం ప్రతినిధి)**మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎసచవతీతీచసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.







# మర్పల్లి మండల సమైక్యా భవనంలోసిఐఎఫ్ శ్రీనిధి పై సమీక్షా సమావేశం



**వికారాబాద్ నియోజకవర్గం ధి జనవరి 20(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లిమండల సమాఖ్య సమావేశం లో సభ్యులు సిఐఎఫ్,వసుళ్ళు స్త్రీనిది వసుళ్ళు, గ్రామ సంఘం భవనాల నీర్మాణం, పొదుపు సంఘాల బలోపేతం గురించి ప్రణాళికలు తయారు చేయడం జరిగింద ని తెలిపారు కార్యక్రమంలో స్టేట్ సిఆర్పిఎఫ్ వజియా, పద్మ, పాల్గొన్నారు చిన్న సంఘాలు బాగుంటేనే గ్రామ సంఘం బాగుంటుంది గ్రామ సంఘాలు బాగుంటేనే మండల సమైక్య బాగుంటుంది గ్రామాల్లో ఉన్న చిన్న సంఘాలు రెగ్యులర్గా తీసుకోవడం మళ్ళీ అమౌంట్ కట్టడం ప్రక్రియ నిరంతరం జరుగుతూ ఉండాలని తెలిపారు గ్రామాల్లో చిన్న సంఘాల సమావేశాలు వారానికి ఒకసారి నెలకు ఒకసారి తప్పకుండా జరుపుకోవాలని అందులో సంఘానికి సంబంధించిన సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకొని సైన్యాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా లీడర్లు వివో అధ్యక్షులు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని తెలిపారు జీవితాన వెలుగు ఉందని ఎంత నమ్మకంగా మనం విశ్వసిస్తున్నాము అలాగే మన సంఘాల్లో ఉన్న సభ్యురాలు రెగ్యులర్గా అమౌంట్ కట్టడం వల్ల కొత్త సంఘాలకు కొత్త సభ్యులకు అవసరాలు తీర్చినవాళ్ళము అవుతాం జీవనోపాధి కలిగించినటువంటి వాళ్ళమవుతాం కాబట్టి రెగ్యులర్గా సంఘ సమావేశంలో చర్చించుకుని వివో ను మంచి ఆదర్శ వివో గా నడుపుకొని మీ లక్ష్య సాధనలో మీ అనుకున్న గోల్డ్ రిచ్ కావాలని తెలిపారు సమావేశంలో మండల ఏపీఎం సమ్మయ్య, సీసీలు, వివో లీడర్లు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారని తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com